ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts


సంపుటి - 02 సంచిక -254 | పేజీలు - 12 వెల - 03/- | శనివారం 27 డిసెంబర్ 2025

# వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలు: సీజేఐ

**ఇది ఖర్చు తక్కువతో కూడిన, ఇరుపక్షాలకూ ప్రయోజనకరమైన ప్రక్రియ అన్న సీజేఐ**

**'దేశం కోసం మధ్యవర్తిత్వం' కార్యక్రమాన్ని ప్రారంభించిన సుప్రీంకోర్టు**

**కేసులు కోర్టుకు రాకముందే పరిష్కరించుకునే అవకాశం ఉందని వెల్లడి**



న్యూఢిల్లీ,**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం ఎంతో విజయవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రక్రియ అని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఇది కేసులోని ఇరుపక్షాలకూ గెలుపు-గెలుపు పరిస్థితిని కల్పిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజు గోవాలోని పనాజీలో మిగతా 2లో...

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు హత్య
# ఖండించిన భారత్

**గత వారం బంగ్లాదేశ్‌లో దీపు చంద్ర దాస్ హత్య**

**మైనారిటీలపై దాడులు ఆందోళన కలిగించే విషయమన్న భారత్**

**బంగ్లాదేశ్ ఎన్నికలు పారదర్శకంగా జరగాలని కోరుకున్న రణధీర్**




న్యూఢిల్లీ,**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. గత వారం 25 ఏళ్ల దీపు చంద్ర దాస్‌ను దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యను భారత్ తీవ్రంగా ఖండించింది. బంగ్లాదేశ్‌లోని హిందువులు,మిగతా 2లో...

# భారత్ సూపర్ పవర్

## తిరుపతి విజ్ఞాన్ సమ్మేళన్‌లో సింఎం చంద్రబాబు








**భారత్‌లో మేధకు కొదవ లేదు**

**మన పురాణ పురుషులు గొప్పలు తెలుసుకోవాలి**

**బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే అర్జునుడు యోధుడు**

**ఇవన్నీ మన పిల్లలకు తెలియ చేయాలి**

**భారత్ శక్తివంతమైన దేశంగా ఎదుగుతోంది**

తిరుపతి,**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
భారత్‌లో మేధకు కొదవ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. హాలీవుడ్‌లో హీరోల కంటే మన పురాణాల్లోని పురుషులు గొప్ప వారని మన పిల్లలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ కంటే మన మిగతా 2లో...

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

## అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము




న్యూఢిల్లీ,**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు.మిగతా 2లో...

# రౌడీయిజం సహించం

**రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా**

**ఇలాంటి దుర్మార్గాలను సహించబోం**

**జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు**



తిరుపతి,**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మిగతా 2లో...

# నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## కారు, ప్రైవేట్ బస్సు ఢీకొని నలుగురి మృతి

**మృతులంతా హైదరాబాద్ వాసులుగా గుర్తింపు**

**డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం**

**:పోలీసుల ప్రాథమిక అంచనా**

**మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడి**





## మెడికల్ అన్‌ఫిట్ ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

**వారికి ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం**

**2020 జనవరి 1 తర్వాత అన్‌ఫిట్ అయిన వారికి వర్తింపు**

**ఈ నిర్ణయంపై ఉద్యోగ వర్గాల్లో హర్షం**

2లో.

## నకిలీ మద్యం కేసులో ఐదుగురు
# నిందితులకు కస్టడీ

**మూడు రోజుల పాటు విచారించనున్న సిట్ అధికారులు**

**తంబళ్లపల్లి కోర్టు అనుమతితో పోలీసుల అదుపులోకి నిందితులు**

**మదనపల్లె సబ్‌జైల్ నుంచి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలింపు**



**అమరావతి డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసులోని ఐదుగురు ప్రధాన నిందితులను మూడు రోజుల కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఎక్సైజ్ పోలీసులు ఈరోజు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.మిగతా 2లో...

# ప్రజల్లోకి వెళదాం

**తెలంగాణకు మొదటి నుంచి కాంగ్రెస్ వ్యతిరేకమే**

**అసెంబ్లీలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీయాలి**

**మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో బహిరంగ సభలు : ఫామ్‌హౌస్‌లో నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం**



మెదక్ **డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాకు చెందిన నేతలు హాజరైనట్టు తెలిసింది. అర్ధరాత్రి వరకు ఈ సమావేశం కొనసాగింది.మిగతా 2లో...

## హెచ్-1బీ వీసా అంశంపై స్పందించిన భారత్

**వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు**

**ఫిర్యాదులు అందినట్లు తెలిపిన రణధీర్ జైశ్వాల్**

**భారత సంతతి వ్యక్తి మృతిపై కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అన్న భారత్**



# నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

## కారు, ప్రైవేట్ బస్సు ఢీకొని నలుగురి మృతి

**మృతులంతా హైదరాబాద్ వాసులుగా గుర్తింపు**

**డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం :పోలీసుల ప్రాథమిక అంచనా**

**మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడి**





నంద్యాల **డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల, బత్తలూరు గ్రామాల మధ్య 40వ నంబరు జాతీయ రహదారిపై ఈ విషాదం చోటుచేసుకుంది. మృతులంతా హైదరాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆరుగురు ప్రయాణిస్తున్న ఓ కారు తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో, కారు ఆళ్లగడ్డ సమీపంలోకి రాగానే డ్రైవర్ అదుపు కోల్పోయాడు. దీంతో కారు వేగంగా రోడ్డు డివైడర్‌ను దాటి, ఎదురుగా హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికి వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది.

ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను, క్షతగాత్రులను అతికష్టం మీద బయటకు తీశారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని, వారిని మరో వాహనంలో గమ్యస్థానాలకు పంపించామని అధికారులు తెలిపారు. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ కుమార్ ప్రమాద స్థలాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, ఈ జాతీయ రహదారిపై తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా తెల్లవారుజామున డ్రైవర్ల నిద్రమత్తు కారణంగా అనేక దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మెడికల్ అన్‌ఫిట్ ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట

**వారికి ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం**

**2020 జనవరి 1 తర్వాత అన్‌ఫిట్ అయిన వారికి వర్తింపు**

**ఈ నిర్ణయంపై ఉద్యోగ వర్గాల్లో హర్షం**

**అమరావతి డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)లో పనిచేస్తూ వైద్యపరమైన కారణాలతో అనర్హులుగా (మెడికల్ అన్‌ఫిట్) తేలిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. అలాంటి వారికి ఇతర ప్రభుత్వ శాఖల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత, అంటే 2020 జనవరి 1 నుంచి మెడికల్ అన్‌ఫిట్‌గా నిర్ధారణ అయిన ఉద్యోగులందరికీ ఈ నిర్ణయం వర్తిస్తుంది. అనారోగ్య కారణాలతో ఉపాధి కోల్పోయిన అనేక మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఈ ఉత్తర్వుల వల్ల గణనీయమైన భరోసా లభించనుంది. గతంలో ఆర్టీసీలో ఉండగా మెడికల్ అన్‌ఫిట్‌గా తేలితే ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చేది. అయితే, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన నేపథ్యంలో, వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి, వారి అర్హతలకు అనుగుణంగా ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తాజా చర్యతో బాధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత లభించనుంది. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. దీనిపై ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. ఏపీఎస్ఆర్టీసీ నుంచి ప్రభుత్వ సేవల్లోకి జనవరి 2020 లో విలీనం అయిన ఉద్యోగులు, వైద్యపరంగా విధులకు అనర్హులుగా ప్రకటించబడిన ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తగిన చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వికలాంగుల హక్కుల చట్టం%-%2016 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. అవసరమైన మేరకు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ప్రత్యామ్నాయ ఉద్యోగాల్లో నియామక అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వివరించారు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆమోదించిన జాబితాలోకి రాని వైద్య కారణాల వలన అనర్హులైన ఉద్యోగులకు, ఆర్టీసీ లో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం మానిటరీ కాంపెన్సేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల సానుకూలత ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరూ నష్టపోకుండా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల జీవన భద్రత, వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

(మొదటి పేజి తరువాయి)

ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది. కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ



అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు.

# భారత్ సూపర్ పవర్

(మొదటి పేజి తరువాయి)

హనుమంతుడు బలవంతుడని వారికి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కి చెప్పారు. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మహాభారతంలో అర్జునుడు మహాయోధుడని వారికి చెప్పాలన్నారు. కృష్ణుడు, మహాశివుడి మహత్యాల గురించి పిల్లలకు వివరించాలని తెలిపారు చంద్రబాబు. శ్రీరాముడిని మించిన మర్యాద పురుషోత్తముడు లేడని వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం గొప్పదని మన పిల్లలకు చెప్పాల్సి ఉందని సూచించారు. కంసుడు లాంటి రాక్షసుల గురించి కూడా వారికి తెలియాల్సి ఉందన్నారు. అప్పుడే మన పిల్లలు మంచికి, చెడుకి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోగలరని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైథాలజీ గురించి అందరూ మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ పోషించిన పాత్రలో మళ్లీ విలువల గురించి సమాజానికి తెలియజేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయి గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి



చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. మానసిక ఒత్తిడిని అధిగమించడంలో యోగాది కీలకపాత్ర అని చెప్పారు. యోగా ద్వారా భారతదేశం యూనివర్సల్ హెల్త్‌ను అందించిందన్నారు. జీరోను భారతీయులే కనిపెట్టారని గుర్తు చేశారు. చెస్ ఆట సైతం మనదేనని వివరించారు. భారతీయ కుటుంబ జీవితం మన దేశంలో మాత్రమే ఉందన్నారు. ఇది భద్రతతో పాటు జీవితాల్లో వెలుగునిస్తోందని పేర్కొన్నారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సౌర, పవన విద్యుత్తుపై అధికంగా దృష్టి పెడుతున్నామని వివరించారు. ఆరు నెలల్లో క్వాంటమ్ కంప్యూటర్ అమరావతి నుంచి ఆపరేట్ చేయబోతున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారు చేయడానికీ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఏపీకి ఇప్పటికే గూగుల్ వచ్చిందని.. మైక్రోసాఫ్ట్ కూడా రావాలని చూస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని వివరించారు. ఇది దేశ అభ్యున్నతికి కూడా కారణమవుతోందన్నారు. టెక్నాలజీలో మనం ప్రపంచంలో ఎవరికి తక్కువ కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్ లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని సీఎం పేర్కొన్నారు.

## వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలు: సీజేఐ సూర్యకాంత్

(మొదటి పేజి తరువాయి)

'మధ్యవర్తిత్వంపై అవగాహన' కోసం ఏర్పాటు చేసిన పాదయాత్రలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మధ్యవర్తిత్వ ప్రక్రియలో మధ్యవర్తి ఎవరిపైనా తమ నిర్ణయాలను రుద్దరని సీజేఐ స్పష్టం చేశారు. వివాదంలో ఉన్న పక్షాలు కోరుకున్న పరిష్కారాన్నే దీని ద్వారా సాధించవచ్చని తెలిపారు. ఇది ఇరువర్గాల అంగీకారంతో జరిగే పరిష్కారం కాబట్టి, ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని వివరించారు. సుప్రీంకోర్టు 'దేశం కోసం మధ్యవర్తిత్వం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జస్టిస్ సూర్యకాంత్ వెల్లడించారు. న్యాయవ్యవస్థలోని భాగస్వాములైన న్యాయవాదులు, న్యాయమూర్తులతో పాటు సాధారణ ప్రజలకు కూడా దీని ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం ఒక విజయవంతమైన సాధనమని ప్రజలు గుర్తించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. కొన్ని ప్రత్యేక కేసులను మధ్యవర్తిత్వానికి పంపమని హైకోర్టులను, జిల్లా కోర్టులను ఒప్పించగలిగామని తెలిపారు. ఇది పాత, కొత్త కేసులకే కాకుండా, కోర్టుకు రాకముందు దశలో (ప్రీ-లిటిగేషన్) ఉన్న వివాదాలకు కూడా వర్తిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు.

## నకిలీ మద్యం కేసులో ఐదుగురు నిందితులకు కస్టడీ

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసులోని ఐదుగురు ప్రధాన నిందితులను మూడు రోజుల కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఎక్సైజ్ పోలీసులు ఈరోజు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. ఈ కేసులో ఏడుగురు నిందితులను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఐదుగురు నిందితులను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మదనపల్లె సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న ఏ1 అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ26 జగన్మోహన్ రావు, ఏ28 తాండ్ర రమేశ్, ఏ27 తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఏ29 షేక్ అల్లబక్షులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కస్టడీకి తీసుకున్న వెంటనే నిందితులకు వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తయిన తర్వాత వారిని విచారణ నిమిత్తం మదనపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించనున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు వీరిని ప్రశ్నించి కీలక సమాచారం రాబట్టే అవకాశం ఉంది. ఈ విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడు హత్య ఖండించిన భారత్

(మొదటి పేజి తరువాయి)

క్రైస్తవులు, బౌద్ధులు సహా ఇతర మైనారిటీలపై నిరంతర దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో వచ్చే సంవత్సరం జరగబోయే ఎన్నికలు పారదర్శకంగా జరగాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు. మూక దాడుల్లో ఇటీవల ఇద్దరు హిందూ మతానికి చెందిన వ్యక్తులు మరణించిన విషయం విదితమే. బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ నగరంలో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని హతమార్చిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు.

## రౌడీయిజం సహించం



(మొదటి పేజి తరువాయి)

మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రజల్లోకి వెళదాం

(మొదటి పేజి తరువాయి)

పార్టీ నేతల నుంచి అందిన సమాచారం ప్రకారం పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తదుపరి కార్యాచరణపైనే ఎక్కువ సేపు చర్చించినట్టు తెలిసింది. ఈ నెల 29 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిలదీయాలని నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం మూడు చోట్ల వేర్వేరుగా బహిరంగ సభలు జరపాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న వైఖరిని ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్రమంతా తిరగాలని అనుకున్నారు. ఈనెల 29న శాసనసభకు కేసీఆర్ హాజరవుతారా? లేదా? అన్నది స్పష్టత రాలేదు. హాజరవుతారు అని నాయకులు అంటున్నారు. 'పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా తెలం గాణకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కాంగ్రెస్‌ది నాటి నుంచీ తెలంగాణ పట్ల ఎప్పుడు ద్రోహమే. తెలంగాణను బీఆర్ఎస్ తప్ప మరే ఇతర పార్టీ పట్టించుకోవటం లేదు.' అని నేతలతో కేసీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు ప్రజల్లోకి వెళ్లాలని, తెలంగాణ నీటి హక్కులను పరిరక్షించుకునే బాధ్యత బీఆర్ఎస్‌పైనే ఉందని ఆయన తెలిపారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ వేదికగా వివరించాలన్నారు.

## హెచ్-1బీ వీసా అంశంపై స్పందించిన భారత్

**వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు**

**ఫిర్యాదులు అందినట్లు తెలిపిన రణధీర్ జైశ్వాల్**

**భారత సంతతి వ్యక్తి మృతిపై కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అన్న భారత్**

**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** అమెరికా హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఈ విషయాన్ని తాము అమెరికా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన వెల్లడించారు. ఇది అమెరికా సార్వభౌమాధికార పరిధిలోని అంశమే అయినప్పటికీ, తమ ఆందోళనలను అమెరికాకు తెలియజేశామని ఆయన పేర్కొన్నారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతికి చెందిన వ్యక్తి ఇటీవల మరణించిన ఘటనపై కూడా భారత్ స్పందించింది. మృతుడు భారత సంతతికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, అతనికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఈ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతి నొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ, చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, దీని కారణంగానే తన భర్త ప్రాణాలు కోల్పోయాడని మృతుడి భార్య ఆరోపించారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో రూ.50 కోట్లతో నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు

## కాలేజీ రుణం తీర్చేందుకు ముందుకొచ్చిన పూర్వ విద్యార్థులు సిబ్బంది సమ్మతికి మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)**
కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సహకారంతో రూ.50 కోట్ల వ్యయంతో ఆధునిక నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మెడికల్ కాలేజ్ సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.శుక్రవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజ్ సమావేశ మందిరంలో మెడికల్ కాలేజ్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి టి.జి. భరత్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విదేశాల్లో స్థిరపడిన కర్నూలు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు కాలేజీ రుణం తీర్చే ఉద్దేశంతో, ప్రస్తుత విద్యార్థులు మరియు సిబ్బందికి ఉపయోగపడే విధంగా నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ముందుకొచ్చారని తెలిపారు. అందరికీ అనుకూలంగా 66.66 సెంట్ల స్థలంలో ఈ నాలెడ్జ్ సెంటర్‌ను ఏడాది లోపల నిర్మించి, భవనం పూర్తయ్యాక మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌కు అప్పగించనున్నట్లు చెప్పారు.ఈ నాలెడ్జ్ సెంటర్‌లో అడ్వాన్స్ లైబ్రరీ, రీసెర్చ్ సెంటర్, జిమ్, పెవిలియన్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్, మీటింగ్ హాల్ వంటి సదుపాయాలు ఉండనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనపై మెడికల్ కాలేజ్ సిబ్బంది అందరూ ఏకగ్రీవంగా సమ్మతి తెలియజేశారు.అనంతరం వివిధ విభాగాల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి డ్రైనేజీ సమస్యలు, భవనం పాతబడటం గురించి వివరించగా, వాటిని సర్వజన ఆసుపత్రి తరహాలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆప్టికల్ సోనోగ్రఫీ పరికరం అవసరమని కోరగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిధుల కొరతతో ఐపీఎం బిల్డింగ్ అసంపూర్తిగా ఉందని తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సహకారంతో రూ.14.16 కోట్ల వ్యయంతో 150 బెడ్ల రోగుల సహాయకుల రాత్రి బస భవనం నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్ మెన్స్ హాస్టల్‌కు అదనపు గదులు, మార్చురీ వద్ద షెడ్, ఫ్రీజర్ బాక్సులు అవసరమని తెలిపారు.ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి పేద రోగులకు ఉచిత ఇంప్లాంట్లు ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అందించాలని కోరగా, ముఖ్యమంత్రి స్థాయిలో చర్చిస్తామని మంత్రి తెలిపారు.ట్రామా కేర్ ప్రొఫెసర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.500 కోట్లతో అత్యాధునిక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదన ఉందని, అందుకు కర్నూలు సర్వజన ఆసుపత్రి అనుకూలమని తెలిపారు. దీనిపై పూర్తి నివేదికను సిద్ధం చేసి ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.ఇతర విభాగాల ప్రొఫెసర్లు అవసరమైన పరికరాలపై వినతులు సమర్పించగా, ఒక్కో విభాగానికి అవసరమైన అంశాలను నివేదిక రూపంలో తమ కార్యాలయానికి అందజేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, విదేశీ వైద్య విద్యార్థుల సమన్వయకర్త డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు వివిధ విభాగాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై నేరుగా స్పందించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

### గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శుక్రవారం తన నివాసంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన వివిధ వర్గాల ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిని పరిశీలించారు.కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి తక్షణ పరిష్కారం అందించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈ సందర్భంగా తెలిపారు.

## ఐఎంఎంఎస్ యాప్‌లో మధ్యాహ్న భోజన ఇండెంట్ తేదీల మార్పు

### ప్రతి నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఒకేసారి నమోదు అవకాశం ఆప్టా స్వాగతం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఐఎంఎంఎస్ యాప్‌లో మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, రాగి పిండి, బెల్లం తదితర సరుకుల ఇండెంట్ నమోదు తేదీలను ఒకే సమయంలో నిర్వహించేలా ప్రభుత్వం మార్పులు చేపట్టింది. ఈ నిర్ణయాన్ని ఎపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) హర్షించింది.ఇంతకుముందు ఇండెంట్ నమోదు తేదీలు విభిన్నంగా ఉండటంతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆప్టా రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.జి.మెహదిలు లేఖ నెం. 152/ఆప్టా స్టేట్/2025, తేది 17-12-2025 ద్వారా సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు కి ప్రాతినిధ్యం చేశారు.దీనిపై స్పందించిన స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయుల సమస్యను పరిగణనలోకి తీసుకుని, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన అన్ని అవసరాల ఇండెంట్‌లను ప్రతి నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐఎంఎంఎస్ యాప్‌లో ఒకేసారి నమోదు చేసే విధంగా మార్పులు చేశారు.ఈ నిర్ణయంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉన్న పరిపాలనా భారం తగ్గడమే కాకుండా, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ మరింత సులభంగా, సమర్థవంతంగా సాగనుందని ఆప్టా నాయకులు పేర్కొన్నారు.ఈ మార్పుకు సహకరించిన స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు కి ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎం.మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సేవాలాల్ నాయక్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

### 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్ఠంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)**
జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పదవ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై, మెంటార్‌లుగా నియమితులైన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా పదవ తరగతి విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చూడాలని, డ్రాప్‌ఔట్‌లు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆదోని డివిజన్‌లో డ్రాప్‌ఔట్‌ల శాతం అధికంగా ఉందని పేర్కొంటూ, తల్లిదండ్రులతో వలస వెళ్లిన విద్యార్థులను గుర్తించి తిరిగి రప్పించి హాస్టళ్లలో చేర్పించి పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఏ, బి గ్రేడ్ విద్యార్థులను “షైనింగ్ స్టార్స్”గా, సి, డి గ్రేడ్ విద్యార్థులను “రైజింగ్ స్టార్స్”గా గుర్తించి, ముఖ్యంగా రైజింగ్ స్టార్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి వారు మెరుగైన మార్కులు సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థులకు పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అన్న అంశాలను సబ్జెక్ట్ వారీగా పరిశీలించాలని తెలిపారు.మార్కులు తక్కువగా వస్తున్న సబ్జెక్టులలో ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు హోమ్‌వర్క్ ఇచ్చి పునరావృతంగా రాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ 20 మార్కుల స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ, వాటిలో సగటు శాతం 15కి పైగా ఉండేలా చూడాలని సూచించారు.ప్రస్తుతం 14 మండలాలు సగటు ఉత్తీర్ణత శాతంలో వెనుకబడి ఉన్నాయని పేర్కొంటూ, ఆయా మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఈఓ, సమగ్ర శిక్ష ఏపీసీలను ఆదేశించారు. ఆర్డీవోలు తమ డివిజన్ల పరిధిలో వెనుకబడిన పాఠశాలల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. హిందీ ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకుని ఆన్‌లైన్ తరగతుల ద్వారా హిందీ బోధన చేపడతామని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం మరింత పెరిగేలా మెంటార్‌లు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ, జిల్లాలో అక్షరాస్యత శాతం 57 మాత్రమే ఉన్నందున కొన్ని ప్రాంతాల్లో తల్లిదండ్రులకు పిల్లల చదువుపట్ల అవగాహన తక్కువగా ఉండవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు బాధ్యతగా ముందుకు వచ్చి విద్యార్థుల్లో చదువుపట్ల చైతన్యం కలిగించి, పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, డీఈఓ ఎల్. సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ డా. లోకరాజు, కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలు సందీప్ కుమార్, భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఎస్‌డీసీ అనురాధ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)**ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగంగా మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, ముఖ్యంగా రోడ్లు, నడకదారులు, పార్కులు, వ్యాపార దుకాణ సముదాయాలు, శివారు ప్రాంతాలు మరియు వల్నరబుల్ ఏరియాలలో ప్రజాజీవనానికి ఆటంకం కలిగించే వారి పై పబ్లిక్ న్యూసెన్స్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 2025 జనవరి నుండి డిసెంబర్ 20 వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై మొత్తం 17,089 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజలు శాంతియుతంగా జీవించే హక్కును కాపాడడమే లక్ష్యంగా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని ఆయన హెచ్చరించారు.

# బాలలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధ్యమే

## వీర్ బాల్ దివస్2025 సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వ్యాఖ్యలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)** బాలలకు సరైన అవకాశాలు, ప్రోత్సాహం అందిస్తే వారు అసాధారణ విజయాలు సాధించగలరని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.శుక్రవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర్ బాల్ దివస్2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రపతి చేతుల మీదుగా వీర్ బాల్ పురస్కారం అందుకున్న వారిలో కర్నూలు జిల్లా మద్దికెర మండలానికి చెందిన పారా అథ్లెట్ హెచ్.యూ. శివాని ఉండటం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు 9 ఏళ్ల జోరావర్ సింగ్, 5 ఏళ్ల ఫతేసింగ్ ల అమర త్యాగాలను స్మరించుకుంటూ 2022 నుంచి భారత ప్రభుత్వం వీర్ బాల్ దివస్‌ను నిర్వహిస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు.బాలల అభివృద్ధి కోసం జిల్లాలో పనిచేస్తున్న సంస్థలు, ఎన్జీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని, బాలల ప్రతిభ వెలికితీయడంలో చొరవ చూపాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి విజయ, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణారెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి



జుబేదాబేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. భాస్కర్, బాలల అబ్జర్వేషన్ హోమ్స్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తపై ఎస్ఐ దాడి





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 26,రిపబ్లిక్ న్యూస్** మంత్రాలయం నియోజకవర్గం కేంద్రం లోని పెద్ద కడుబూరు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన బోయ బసవరాజు అనే టీడీపీ కార్యకర్త మిరప పంటకు వంక నీళ్లు వదిలిన వైనం, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన బోయ బసవరాజు అనే వ్యక్తిపై ఎస్సై నిరంజన్ రెడ్డి దౌర్జన్యం మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో అదే గ్రామానికి చెందిన బోయ బసవరాజు తన ఒక ఎకరా పొలంలో దాదాపుగా మూడు లక్షల పెట్టుబడితో మిరపంట సాగు చేశాడు. ఇది ఓర్చుకోలేని అదే గ్రామానికి చెందిన బోయ చిన్నగుంటన్న, పొంగ పెద్దయ్య ఇద్దరు వ్యక్తులు తన మిరపంటలోకి పక్కనే ఉన్న వంక నీరు వదిలారని వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా ఎస్ ఐ నిరంజన్ రెడ్డి గురువారం తన పై విచక్షణా రహితంగా దాడి చేశాడని బోయ బసవరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. తను టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి దగ్గర తిరుగుతున్న అందుకే నాపై దాడి చేసినట్లు తెలిపాడు. ఉన్నతాధికారులు స్పందించి తలపై దాడి చేసిన ఎస్ఐ నిరంజన్ రెడ్డి పై, మిరప పంటలో మీరు వదిలి నాశనం చేసిన బోయగుంటన్న, వంగ పెద్దయ్య పై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని విలేకరులకు బాధితుడు తెలిపాడు. బాధితులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతరకు సమగ్ర సమీక్ష సమావేశం

## -నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 26(,రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలో జనవరి 5వ తేదీన నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవ జాతర సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, మున్సిపల్, రెవెన్యూ (ఎంఆర్ఓ), పోలీస్, ఫైర్ %డ% సేఫ్టీ, విద్యుత్ శాఖ, ఆర్ %డ% బి, వైద్య శాఖ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు జాతరకు హాజరవుతారని, అందువల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పూర్తి భద్రతా చర్యలతో, శాంతియుతంగా, సౌహార్ద వాతావరణంలో జాతరను నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రత్యేకంగా మైక్ %డ% సౌండ్ సిస్టమ్, వీధి దీపాల ఏర్పాటు, సీసీటీవీ కెమెరాలు, త్రాగునీటి సౌకర్యం, ప్రత్యక్ష ప్రసారానికి ఎల్ ఈ డి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్లు, తగిన పోలీస్ బలగాలు, అగ్నిమాపక భద్రత, అన్ని ప్రజా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.భక్తులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొనేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

# ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డా. మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

## కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 26)** భారత దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానీ బాషా అన్నారు. శుక్రవారం కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన డా. మన్మోహన్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా షేక్ జిలానీ బాషా మాట్లాడుతూ, డా. మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అవిశ్రాంత యోధుడు, మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా, అంతకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేసి దేశానికి అమూల్యమైన సేవలు అందించారన్నారు. ఆయన నాయకత్వంలో భారత్ అత్యధిక వృద్ధిరేటును సాధించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానం సంపాదించిందని తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు మాట్లాడుతూ, డా. మన్మోహన్ సింగ్ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఆయన సంస్కరణలు కీలక పాత్ర పోషించాయని చెప్పారు. ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశంపై పడకుండా సమర్థంగా ఎదుర్కొన్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం వంటి హక్కుల ఆధారిత సంస్కరణలు భారత రాజకీయాల్లో సరికొత్త శకాన్ని సృష్టించాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్ బాబు, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్.సి. బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కె. రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, షేక్ మాలిక్ బాషా, బి. సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ. సత్యరాజు, జోసెఫ్ నోయల్, ఆసిఫ్ అలీ ఖాన్, రవికుమార్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీనగర్ వాసుల 20ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తా

## మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హామీ





**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో 20ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న శ్రీశ్రీ నగర్ కాలనీ వాసులకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే నగరంలోని 49, 50వ డివిజన్ లలో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, అధికారులతో కలిసి శ్రీశ్రీ నగర్, గంగానగర్ లో ఉదయం నుంచి పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో ఎంతో మందికి చెప్పుకున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. శ్రీశ్రీనగర్ వాసులు తాము 20ఏళ్లుగా నివాసం ఉంటున్నా పట్టాలు ఇవ్వలేదని, డోర్ నెంబర్లకు కూడా గుర్తింపు లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ప్రజా సమస్యలు తెలుసుకుంటు న్నామన్నారు. ఎక్కడికి వెళ్లినా గత ఐదేళ్లలో ఒక్క నాయకుడు తమ వద్దకు రాలేదని.. తమల్ని పట్టించుకోలేదని ప్రజలు చెబుతున్నారన్నారు. కొన్ని కాలనీల్లో ఏళ్ల తరబడి రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్వరలోనే ఈ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని చెప్పారు. మరోవైపు శ్రీశ్రీనగర్ కాలనీలో అంతా పేదలు ఉంటున్నారని.. గత 20ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నా సరైన గుర్తింపు లేదన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న వారి డోర్ నెంబర్లు ఆన్ లైన్ లో ఎక్కిస్తామని.. మున్సిపాల్టీ ద్వారా అందే ప్రతి సౌకర్యం కాలనీ వాసులకు వచ్చే చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత జాతీయ మహాసభల జయప్రదం చేయండి



**గుత్తి : డిసెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ నందు జాతీయ మహాసభల విజయవంతం చేయాలని అనంతపురం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చీపుయాత్ర ఈరోజు అనంతపురంలో బయలుదేరి సాయంత్రం గుత్తి పట్టణానికి చేరుకోవడం జరిగింది. ఈ యాత్రలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర , నాయుడు , మండల రామాంజనేయులు రావడం జరిగింది ఈ సందర్భంగా గుత్తి సిఐటియు నాయకులు ఘనంగా స్వాగతం పలికి గాంధీ సర్కిల్ నందు మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వం కార్మికుల చట్టాలను కార్మికుల హక్కులను నెరవేరియం చేస్తుందని ఈ జాతీయ మహాసభల్లో కార్మికుల సమస్యలపై చర్చించి దేశ వ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్, గుత్తి నాయకులు మల్లేష్, రేణుక, మల్లికార్జున, సూరి, మురళి, నాయకులు నవీన్ యాదవ్, బాలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీలో మంటలు... హైదరాబాద్‌లో రెండేళ్ల బాలుడు మృతి

**హైదరాబాద్‌డిసెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్):**
హైదరాబాద్ నగరంలోని కాచిగూడలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఏసీలో మంటలు చెలరేగడంతో రెండేళ్ల బాలుడు మృతి చెందాడు. కాచిగూడ పరిధిలోని సుందర్ నగర్‌లో ఓ ఇంట్లో ఈరోజు సాయంత్రం ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. ఆ సమయంలో రెండేళ్ల బాలుడు గదిలో ఉన్నాడు.మంటల కారణంగా తీవ్ర గాయాలపాలైన బాలుడు అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ధైర్యం .. సాహసంతో ముందుకెళ్తే ప్రతి బాలుడికీ జాతీయ గుర్తింపు సాధ్యం

## కలెక్టర్ శ్యాం ప్రసాద్ -రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, డిసెంబరు 26,(రిపబ్లిక్ న్యూస్):** ధైర్యం-సాహసంతో ముందుకెళ్తే ప్రతి బాలుడికీ జాతీయ గుర్తింపు సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ప్రమీల ఆధ్వర్యంలో వీర బాల్ దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని చిన్నపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉత్తేజపరిచేలా కలెక్టర్ ప్రసంగించారు.

### కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన సాహసానికి అవార్డు

ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో వీరులు, వీర వనితల గురించి మాత్రమే మనం వినేవాళ్లమని, అయితే 2022 నుంచి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును ప్రారంభించి, అసాధారణ ధైర్యసాహసాలు, సేవా



కార్యక్రమాలు చేసిన బాలలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ప్రతి బాలుడు తనకు ఆసక్తి ఉన్న రంగంలో కృషి చేస్తే, ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు పొందేందుకు అర్హుడవుతాడని అన్నారు. 2024 సంవత్సరానికి గాను శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన బాలుడు రాగి సూర్య ప్రసాద్ రాష్ట్రపతి గారి చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన అసాధారణ సాహసానికి ఈ అవార్డు లభించిందని తెలిపారు. ప్రస్తుతం రాగి సూర్య ప్రసాద్ ఏపీఆర్ఎస్ రెసిడెన్షియల్ స్కూల్, కొడిగినహల్లిలో విద్యనభ్యసిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత రాగి సూర్య ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చిన్నపల్లి హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలలో ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ప్రమీల, డీఈఓ కృష్ణప్ప, డీసీపీఓ మహేష్, రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత రాగి సూర్య ప్రసాద్ మరియు వారి తల్లిదండ్రులు, జిల్లా బాలల పరిరక్షణ సమితి సిబ్బంది, శిశుగృహ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
శనివారం 27 డిసెంబర్ 2025

# నల్లగా మారిన అంగన్వాడీ గుడ్లు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బాలింతలకు ఇచ్చే గుడ్ల నాణ్యత లేదు ప్రభుత్వం ఇలాంటి గుడ్ల పంపిణీ చేస్తుంది. చిన్న పిల్లలు గుడ్లు తింటే బలం అంటున్నారు. కానీ ఈ గుడ్లు తింటే అనారోగ్యనికి గురవుతారు. ఈ గుడ్లు అంగన్వాడీ సెంటర్ లో పంపిణీ జరుగుతున్నా అక్కడ వాళ్ళు నోరు విప్పటం లేదు ఈసారి ఇలాంటి గుడ్లు వస్తే పై అధికారులకు చెపొచ్చు అని అక్కడి వాళ్ళకు నచ్చచెపుతున్నారు. గుడ్లు ను బాగా ఉడకపెట్టిన కూడా గుడ్డు లోపల నల్ల వలయం లా మారుతుంది. ఈ గుడ్లు తినటం వలన చాలా ప్రమాదం. అంగన్వాడీ సెంటర్ లో వచ్చే నాసిరాకం గుడ్లు కాకుండా నాణ్యత చూసి ప్రభుత్వం పంపిణీ చేయాలి. అని కోరుతున్నారు

# తిరుమలపై వైసీపీ దుష్ప్రచారం

## అబద్ధాలతో భక్తుల విశ్వాసాలపై దాడి : వేమూరి ఆనంద్ సూర్య



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**
తిరుమలతో పాటు రాష్ట్రంలోని దేవాలయాల పవిత్రతను దెబ్బ తీయాలనే ఉద్దేశంతో వైసీపీ కావాలనే తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తిరుమలలో అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీని సమర్థవంతంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. అయినా 'తొక్కిసలాట', 'ప్రభుత్వ నిర్లక్ష్యం' అంటూ వైసీపీ అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. తిరుమలలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదని స్వయంగా ఎస్పీ పరిశీలించి స్పష్టం చేసినప్పటికీ, భయాందోళన సృష్టించే ప్రయత్నాలు కొనసాగుతున్నా యని విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలోనే ఆలయాలపై దోపిడీలు, అక్రమాలు జరిగాయని, ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా ఆలయాలనే లక్ష్యంగా చేసుకుని విష ప్రచారం చేస్తోందన్నారు. తిరుమల గోశాల, నిత్యాన్నదానం, దర్శనాలపై తప్పుడు వదంతులు పుట్టించి భక్తుల మనోభావాలను కించపరుస్తున్నారని పేర్కొన్నారు. ఆలయాలపై దుష్ప్రచారం ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని దెబ్బతీయా లనే కుట్రగా ఆయన అభివర్ణించారు.

# ఎన్టీఆర్ జిల్లా డీఆర్సీ సమీక్ష సమావేశంలో

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ డిసెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రైతు శిక్షణ కేంద్రంలో ఎన్టీఆర్ జిల్లా డీఆర్సీ (డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధి, యువతకు ఉద్యోగ కల్పనలో సాధించిన పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతం గా చేరేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్**
పుల్లంపేట మండలం దేవరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం శుక్రవారం ఘనంగా ఆలయ అధికారులు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్, మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు ఆలయ అధికారులు పూజారులు వేదమంత్రాలతో వారికి స్వాగతం పలికారు, ముక్క వరలక్ష్మి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు,అనంతరం ఆలయ అధికారులు పూజలలో వారు ఇరువురిని ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలుపాల్గొన్నారు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓటమి ప్రభుత్వ కార్యకర్తలు ప్రజలు పలు అధికారులు పాల్గొన్నారు.

# సుబ్బమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.



**ఓబులవారిపల్లి డిసెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం మైసూరువారిపల్లి గ్రామ సర్పంచ్ సంయుక్త అత్త కారుమంచి సుబ్బమ్మ మరణించారని తెలుసుకొని ఆమె భౌతికకాయాని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు, అనంతరం ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపడు పంచాయతీ సోమాకుల పల్లె వస్తువులు తిరుమల శెట్టి చంద్రశేఖర్ అనారోగ్యంతో రైల్వే కోడూరు ఆసుపత్రిలో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ ఆయన మృతదేహాన్ని సందర్శించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేసి పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారువారికి భరోసా ఇచ్చారుఈ కార్యక్రమం లొ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , పగడాల చంద్రశేఖర్ , పగడాల వెంకటేష్ , జోగినేని మనీ , NDA కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# నందిగామలో వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ, ఎన్టీఆర్ జిల్లా: స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా జనసైనికులు మరియు స్థానిక నాయకులు రంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ నాయకుడు పూజారి రాజేష్ మాట్లాడుతూ, మోహనరంగా పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోరాడి, వారి ఇళ్ల పట్టాలు కోసం ప్రాణం త్యాగం చేసిన స్ఫూర్తిదాయక నాయకుడు అని తెలిపారు. ఆయనను రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆదర్శనీయ నాయకునిగా గుర్తించినట్టు చెప్పారు. గత శాసన సభ్యులు జగన్ మోహనరావు విగ్రహాన్ని పార్టీ పరిమితులకూ, రాజకీయాలకూ మించిన గౌరవంగా ఏర్పాటు చేశారని, నందిగామ ఎన్డీయే కూటమి శాసన సభ్యులు తంగిరాల సౌమ్య పేదల అభ్యున్నతికి కృషి చేసినందున రామన్నపేట రోడ్డుకు రంగా పేరును నామకరణం చేయాలని పూజారి రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ, బీజేపీ నాయకులు, కాపు సంక్షేమ సేన అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలు, పార్టీ కార్యదర్శులు పాల్గొన్నారు. వందేమాతరం స్వరంలో వంగవీటి మోహనరంగా సేవలను గుర్తు చేసుకున్న ప్రజలు, ఆయనను పోరాట యోధుడు, ఆదర్శ నాయకుడుగా స్మరిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## క్రాప్ బుకింగ్ లో నమోదు చేసినటువంటి

# రైతులకు మాత్రమే తదుపరి యూరియా



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబరు 26 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో శుక్రవారం పుంగనూరు డివిజన్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సి. శివకుమార్ గారు అధ్యక్షత వహించడం జరిగింది ఈ శిక్షణ కార్యక్రమంలో ఏ డి ఏ గారు మాట్లాడుతూ రబీ 2025-26 సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమం వేగవంతం చేయవలెనని మరియు సాగులో ఉన్న ప్రతి పంట ఈ పంటలో నమోదు కావాలని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసినటువంటి రైతులకు మాత్రమే తదుపరి యూరియా అందజేయడం జరుగుతుందని కాబట్టి పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంటలో నమోదు జరగాలని తెలియజేశారు. ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ కనీసం 300 మంది రైతుల మొబైల్లో ఇన్స్టాల్ చేయించి ఆ యాప్ ద్వారా వ్యవసాయ సమాచారం ఎలా తెలుసుకోవాలో రైతులు అవగాహన కల్పించాలి అని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రస్తుత పంటలు సాగు దృష్టిలో పెట్టుకొని ఎరువుల అవసరం కనుగొని ఎరువుల కొరత లేకుండా ముందుగానే ఇండెంట్స్ పెట్టి ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని చెప్పారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు మోహన్ కుమార్, రాధ, జ్యోతమ్మ, సుధాకర్, శ్రావణి, లీలకుమారి మరియు ఏ ఈ ఓ లు శివ శంకర్, ఖాదర్ వల్లి, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..



**గుత్తి డిసెంబర్ 26 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ లో కర్నూల్ రోడ్ లోని సిపిఐ పార్టీ ఆఫీసు నందు పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన మండల కార్యదర్శి రామదాస్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ డానియల్ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశపు గడ్డమీద సిపిఐ కి వంద సంవత్సరాల అనే నినాదంతో దేశమంతా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గుత్తి పార్టీ ఆఫీసులో కూడా ఘనంగా నిర్వహిస్తున్నాం అని ఉత్తర ప్రదేశ్ లోనే కాన్పూర్లో ఆవిర్భవించి అప్పటినుండి ఇప్పటివరకు స్వతంత్ర పోరాటంలో అదేవిధంగా ప్రజలకు కావాల్సిన కూడు గుడ్డ నీడ దున్నేవానికి భూమి కావాలని నిరంతరము ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నటువంటి కమ్యూనిస్టు పార్టీ వీరులను స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి రమేష్ బాబు మండల సహాయ కార్యదర్శి వెంకట్ రాముడు పట్టణ సాయ కార్యదర్శిలు మహమ్మదా నజీర్ మధుసూదన్ రావు ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్బి రామంజి ,సురేష్ ,భాష, రామకృష్ణ ,షఫీ గోపాల్ బెస్తగిరి, కుమార్ ,నూర్జహాన్, మల్లీ ,ఓబులేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్**
శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు. అనంతరం రాహుకాల సమయంలో భక్తుల సమక్షంలో అమ్మవారిని అభిషేకించారు. రాహుకాల అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందన్న భక్తుల విశ్వాసం దీంతో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ :కుడా చైర్మన్





**ఓబులవారిపల్లి డిసెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు మండలం రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని శుక్రవారం ప్రజాదర్బార్లో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రూపానంద రెడ్డి అన్నారు, రైల్వే కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పలు సమస్యలతో రైతులు, వృద్ధులు గ్రామస్తులు ప్రజా దర్బార్ పాల్గొన్నారు ప్రజల నుండి వినతి పత్రాలు ముక్కా రూపానంద రెడ్డి స్వీకరించారు, రైతులు భూ సమస్యలతో భూములు ఆన్లైన్ కావడం లేదని, వృద్ధులు వృద్ధాప్య పెన్షన్ల కోసం, గ్రామస్తులు గ్రామ త్రాగునీటి, వీధి రోడ్ల, పలు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించిన అనంతరం ఆయన సంబందించిన అధికారులతో టెలిఫోనులో పలు సమస్యలను ప్రజా దర్బారులోనే పరిష్కరించడం జరిగినది ప్రజా దర్బారులో పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియపరచి వారి సమస్యలను పరిశీలించి వారికి న్యాయం చేయవలసిందిగా ఆయన అధికారులను కోరారు, అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ త్వరితగతిన సమస్యలు పరిష్కరించడం కోసమే ఈ ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు ఈ కార్యక్రమంలో పలు శాఖలకూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణం

## భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని, బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు : కేశవరెడ్డి - రైతులకు మరింత అందుబాటులో బ్యాంకు సేవలు :అమిలినేని







**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఏడీసీసీ బ్యాంకు ఏర్పడిన నాటి నుంచి కనీస వసతులు లేక, స్వంత భవనం కూడా లేకుండా ఇబ్బందులు పడిన బ్యాంకు సిబ్బంది, బ్యాంకు ఖాతా దారులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్వంత భవనం కల సాకారం కాబోతోందని, తద్వారా ఈ ప్రాంతంలో ఏడీసీసీ బ్యాంకు కార్యకలాపాలు మరింత మెరుగై ఖాతాదారులకు సేవలు అందుతాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం బ్రాంచి నూతన భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సీఈఓ సురేఖ రాణి, చాపిరి సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, యల్లనూరు సొసైటీ చైర్మన్ అనిల్ కుమార్, బండమీదపల్లి సొసైటీ చైర్మన్ చిత్రలింగప్ప, శెట్టూరు సొసైటీ చైర్మన్ రంగప్ప చౌదరి, కంబదూరు సొసైటీ చైర్మన్ బాబయ్య, బ్రహ్మసముద్రం సొసైటీ చైర్మన్ అంకె ఓబులేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, బీజేపీ నాయకుడు మల్లారెడ్డి, మండల పార్టీ నాయకులు గోళ్ళ వెంకటేషులు, ధనుంజయ, పాలబండ్ల శ్రీరాములు, కురుబ శివన్న, టీఆర్ తిప్పేస్వామి, టీడీపీ నాయకులు పాల్గొని నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.

### వెనుకబడిన ప్రాంతం నేడు అభివృద్ధి వైపు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఒక రైతు కుటుంబం నుంచి వచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి ఉండటం మన ప్రాంత రైతులకు గొప్ప వరమని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రం అప్పుల్లో కోరుకుపోయినా ఎక్కడా తగ్గకుండా సంక్షేమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వెనుకబడిన ప్రాంతం నేడు అభివృద్ధి వైపు నడుస్తోంది అనేందుకు నేడు బ్యాంకుకు భూమిపూజ చేయడం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూడా బ్యాంకు వెనుకవైపు స్థలం కేటాయించడం చూస్తుంటే నిజంగా మనం అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామనే సాంకేతాలు కన్పిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదవాళ్లు కూడా వాళ్ల పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, వారిని దృష్టిలో ఉంచుకుని ఎడ్యుకేషన్ లోన్లు మంజూరు చేయాలని కోరారు. కళ్యాణదుర్గం ప్రాంతం హార్టికల్చర్ హబ్ గా వరల్డ్ బ్యాంకు ఎంపిక చేసిందని దీంతో మన బీటీపీ కూడా త్వరగానే పూర్తవుతుందనే నమ్మకం మరింత పెరిగిందన్నారు.

### ఆమె ఇంట్లోకి వెళ్ళాలి అంటే ఫోన్లు బయట పెట్టించింది

గత ఐదేళ్లు వైసీపీ నాయకులకు ఏమాత్రం పట్టలేదని, కనీసం రెంట్ భవనంలో ఉన్నా అది చాలా అద్వాన్నంగా ఉందని సొసైటీ చైర్మన్లు చెప్పారు అంటే వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. గడిచిన ఐదేళ్లు ఇక్కడ మంత్రి ప్రజలను కూడా నమ్మేది కాదని ఆమె ఇంట్లోకి వెళ్ళాలి అంటే ఫోన్లు బయట పెట్టించింది అంటే ఆమె ఎలాంటి తప్పులు చేసిందో అని అర్థం చేసుకోవాలన్నారు. ఇక బ్యాంకు వరకు ప్రధాన రహదారి నుంచి రోడ్డు కూడా వేయించాలని సొసైటీ చైర్మన్



సీఈఓలను కోరగా తప్పకుండా రోడ్డు వేయిస్తామని, అలాగే సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్ల కోసం పైన హాలు, రూములు కూడా కట్టిస్తామని అది కూడా ఆరు నెలల్లో భవనం పూర్తి చేసి కార్యకలాపాలు సాగిస్తామని తెలిపారు.

# బాలల ఆరోగ్యానికి పెద్దపీట వేయాలి

## డీఎంహెచ్‌వో డా. ఈ.బి. దేవి -బాలల ఆరోగ్యమే లక్ష్యంగా ఆర్బీఎస్కే సేవలు






**అనంతపురము వైద్యం,డిసెంబర్26,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఈ.బి. దేవి తెలిపారు. అందులో భాగంగా డీఎంహెచ్‌వో డా. ఈ.బి. దేవి ఆధ్వర్యంలో ఆర్బీఎస్కే ఇన్‌ఛార్జ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సీడీ) డా. విష్ణుమూర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 2,302 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలోని 2,04,206 మంది పిల్లలకు గాను 1,86,884 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని 1,741 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2,36,763 మంది విద్యార్థులకు గాను 1,56,836 మంది విద్యార్థులకు ఆరోగ్య స్క్రీనింగ్ పూర్తయ్యిందని వెల్లడించారు. ఏఎన్‌ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు), వైద్య సిబ్బంది అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, భవిత కేంద్రాల్లో విద్యార్థుల వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలు (4డీలు) కలిపి ఇప్పటి వరకు మొత్తం 1,257 కేసులను గుర్తించామని డా. ఈ.బి. దేవి తెలిపారు. గుర్తించిన పిల్లలందరినీ స్క్రీనింగ్ అనంతరం ఆర్బీఎస్కే %-% డీఈఐసీ ఓపీ నంబర్ 99 ద్వారా నమోదు చేసి, అవసరమైన వారికి సంపూర్ణంగా చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు.పుట్టుకతో వచ్చే లోపాల కారణంగా శస్త్రచికిత్స అవసరమైన పిల్లలకు ఎన్‌టిఆర్ విద్యాసేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించామని తెలిపారు. ఈ విధంగా పిల్లల కుటుంబాలపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం పూర్తి వైద్య సహాయం అందిస్తోందన్నారు.అలాగే ఆర్బీఎస్కే చైల్డ్ ట్రాన్స్‌పోర్ట్ వాహన సేవల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పిల్లలను డీఈఐసీ కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చి, చికిత్స పూర్తైన అనంతరం వారివారి గ్రామాలకు ఉచితంగా తిరిగి చేరవేయడం జరుగుతోందని వివరించారు. ఈ రవాణా సౌకర్యం వల్ల తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చు లేకుండా పిల్లలకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయన్నారు.స్క్రీనింగ్‌లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డీఈఐసీ) ద్వారా నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్సలు కొనసాగిస్తున్నామని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల అప్రమత్తత ఎంతో కీలకమని డా. ఈ.బి. దేవి తెలిపారు. ఆర్బీఎస్కే బృందం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# జిల్లా ఇన్ ఛార్జి మంత్రిని కలిసిన జిల్లా టీడీపీ నూతన అధ్యక్షుడు

## కమిటీ సభ్యులతో కలసి కర్నూలుకు వెళ్లిన పూల నాగరాజు

### పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించిన ఇన్ ఛార్జి మంత్రి -పార్టీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి భరత్





**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు పూల నాగరాజు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ దబ్బర కుమార స్వామి, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి వాల్మీకి, బోయ సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు మణిరవి వాల్మీకిఇతర సభ్యులతో కలిసి కర్నూలుకు వెళ్లారు. అక్కడ ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అధ్యక్షుడు ఇతర సభ్యులకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ లు అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు నాగరాజుకు, ఇతర కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఎమ్మెల్యేలు ఇతర నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలన్నారు. ఎక్కడ సమస్య ఉన్నా వారితో చర్చించి పరిష్కరించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. త్వరలోనే ఇన్ ఛార్జి మంత్రితో కలిసి అనంతపురంలో సమావేశం నిర్వహిస్తామని అందరి సహకారంతో పార్టీ ముందుకు తీసుకెళ్తామని అధ్యక్షుడు పూల నాగరాజు తెలిపారు.

# బీజేపీ నాయకులు కోటి మృతి పట్ల హరీష్ బాబు నివాళి

## మంత్రి సత్య కుమార్ యాదవ్ సంతాప సందేశం



**శ్రీ సత్య సాయి క్రైమ్ ,డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్)** ధర్మవరం నియోజకవర్గం తిప్పేపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కోటి ఆదినారాయణ అనారోగ్య కారణాలతో మృతి చెందడం అత్యంత విషాదకరమని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషాద సంఘటన తెలుసుకున్న వెంటనే హరీష్ బాబు శుక్రవారం తిప్పేపల్లి గ్రామానికి వెళ్లి కోటి ఆదినారాయణ గారి భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, కోటి ఆదినారాయణ మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు ఫోన్ ద్వారా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారితో కోటి ఆదినారాయణ కుటుంబ సభ్యులను మాట్లాడించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కోటి ఆదినారాయణ మరణ వార్త విని తాను తీవ్రంగా దిగ్భ్రాంతికి లోనయ్యానని, ధర్మవరం వచ్చినప్పుడు తప్పకుండా తిప్పేపల్లి గ్రామానికి వచ్చి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తానని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పోతుకుంట రాజు, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, సోమ్లా నాయక్, పెద్దకోట్ల ఆనంద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి ఆదినారాయణ సేవలను స్మరించుకున్నారు.

# సెరికల్చర్ రీసర్చ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సందర్శన

## పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 26, (రిపబ్లిక్ న్యూస్):** కర్ణాటకలోని మైసూరులో ఉన్న సెంట్రల్ సెరికల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను శుక్రవారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ సందర్శించారు.పట్టు గూళ్ల పెంపకం, మల్బరీ మొక్కల అభివృద్ధి కోసం అడ్వాన్స్ టెక్నాలజీ వినియోగం, అలాగే రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శాస్త్రజ్ఞులు నిర్వహిస్తున్న పరిశోధనలను ఎంపీ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ ఆధునిక పరిశోధనలు పట్టు పరిశ్రమకు, రైతుల ఆదాయ వృద్ధికి ఎంతో దోహదపడతాయని విశ్వసిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్టిఐ అధికారులు ,శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో ఘనంగా సిపిఐ శతజయంతి ఉత్సవాలు

**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్)**



శుక్రవారం రోజు రాజీవ్ గృహకల్ప దాలుమిల్లు దగ్గర, పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శిదంభోళం శ్రీనివాసరావుఈ శత జయంతి ఉత్సవాల కార్యక్రమానికి. ఎన్,రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా దంభోళంశ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ చేసిన త్యాగాల స్ఫూర్తిని అందుకొని దేశాన్ని పరిపాలిస్తున్న మతోన్మాద బిజెపి ని గద్దధించేందుకు సమయత్వం కావాలని అలాగే పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి నిరుపేదకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయంగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అధిక ధరలు కట్టడి చేయాలని కర్నూలు నగరంలో డ్రైనేజ్ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉందని కొన్నిచోట్ల కాలువలు సరిగలేక కొన్నిచోట్ల కాలువలు ఉరువేలేక కొన్నిచోట్ల కల్వర్టు లేక కొన్ని కాలనీలలో రోడ్లు సరిగా లేక ఎన్నో ఎన్నో ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలు ఇంటి పన్నులుసకాలంలో చెల్లిస్తున్నారు పన్నుల వసూల్ లో ఉన్న విధానం మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు చూపించడం లేదు అని అలాగే పెన్షన్లు ఇచ్చామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రానివారి గురించి ఆలోచించాలని అలాగే అతి చిన్న లోపాలతో పెన్షన్లు రేషన్ కార్డులు రావడంలేదని వికలాంగుల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు అర్హత ఉన్న రానివారికి వచ్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము మరియు అధికారులు చూడాలని అన్నారు సిపిఐ ప్రజా సమస్యల నెరవేరి విధంగా పోరాటం చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మహిళా నాయకురాలు కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యురాలు టి శ్రావణ్ రెడ్డి సమితి సభ్యులు ధనలక్ష్మి పి రబియ్య దుర్గమ్మ పావని దొడ్డిపాడు భాష సూరి శివ గౌడ్ కాలనీ వాసులు మొదలగు వారు పాల్గొన్నారు

# డిసెంబర్ 31న పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి

## డీఆర్డీఏ - వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.బి. శ్రీధర్ రెడ్డి

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**జనవరి 2026 నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం WEA / WDS / PS ఖాతాల్లో జమ చేయనున్నట్లు డీఆర్డీఏ – వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.బి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో పెన్షన్ పంపిణీ బాధ్యత కలిగిన అధికారులు, సిబ్బంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ యాప్ ద్వారా నగదు విత్‌డ్రా చేసుకొని, వెంటనే యాప్‌లో తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని ఆయన సూచించారు. డిసెంబర్ 31వ తేదీ ఉదయం నుంచే పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, అదే రోజున 100 శాతం పంపిణీ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా కారణాల వల్ల డిసెంబర్ 31న మిగిలిపోయిన పెన్షన్ దారులకు జనవరి 2వ తేదీన తప్పనిసరిగా పెన్షన్లు పంపిణీ చేసి, శాతం వందకు వంద పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లాలో మొత్తం 2,13,630 మంది పెన్షన్ దారులకు దాదాపు రూ. 92.41 కోట్ల మేర పెన్షన్ మొత్తం పంపిణీ చేయనున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. పెన్షన్ పంపిణీలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆ ప్రకటనలో తెలిపారు.


# రాష్ట్ర న్యాయశాఖ మంత్రి చేతుల మీదుగా బట్రాజుల సేవాసమితి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**బట్రాజుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బట్రాజుల సేవాసమితి ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

బట్రాజుల సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టి ఉందని తెలిపారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేద బట్రాజుల కుటుంబాలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎవరికైనా ఇల్లు లేదా ఇంటి స్థలం లేకుంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. అలాగే రాజకీయంగా అర్హులైన వారికి పదవుల అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బట్రాజుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బాల సుబ్బరాజు,అధ్యక్షులు రామరాజు,కార్యదర్శి రంగరాజు,కోశాధికారి మోహన్ రాజు,సీనియర్ పాత్రికేయులు పగిడికొండల జయప్రకాష్ నారాయణ రాజు,రంగరాజు,సంఘ కార్యవర్గ సభ్యులు మరియు బట్రాజుల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సంఘ కార్యవర్గ సభ్యులందరికీ బట్రాజుల సంక్షేమ సంఘం తరఫున పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ జన్మదిన వేడుకలు



**పత్తికొండ**







శుక్రవారం రోజున పత్తికొండ ఎమ్మెల్యే కేఈ, శ్యామ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పత్తికొండ టీ.ఎన్.ఎస్.ఎఫ్ (తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పత్తికొండ పట్టణంలోని స్థానిక తేరుబజార్ నందు నిర్వహించగా, సుమారు 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు మాట్లాడుతూ, కేఈ శ్యామ్ కుమార్ అన్న ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం వంటి మహత్తర కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాటాల ఎర్ర జెండాకు 100 ఏళ్ళు





**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శుక్రవారం రోజున,101వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు సిపిఐ ఓర్వకల్లు మండల నాయకత్వం ఓర్వకల్ మండల లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ మండల కార్యదర్శి రమేష్ ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు వలి బాబు మరియు నాయకులు కన్నా, ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు మధు మరియు సిపిఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని కర్నూలు జిల్లాలోనే ఏర్పాటు చేయాలి-బొజ్జా దశరథరామిరెడ్డి.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు దక్కాల్సిన జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారిని కోరడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి స్వాగతిస్తోందని, సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని జూపాడు బంగ్లా ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన సుమారు 1,800 ఎకరాల విస్తారమైన భూమి అందుబాటులో ఉందని, అలాగే కేసీ కెనాల్, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీటి వసతి కల్పించే పూర్తి అవకాశం ఉన్న ఈ ప్రాంతంలోనే ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి గతంలోనే ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

అనేక రకాల పంటలు, ఉద్యానవన పంటలు పండే రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయ విద్యా, పరిశోధనలకు విస్తృత అవకాశాలు ఉన్నప్పటికీ, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయకుండా కేవలం 100 ఎకరాల భూమి మాత్రమే ఉన్న గుంటూరు జిల్లా “లాం” ఫార్మ్‌కు తరలించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞాపన పత్రాలు అందించిన విషయాన్ని కూడా బొజ్జా గుర్తు చేశారు. జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడితే, దానికి అనుబంధంగా వ్యవసాయ కళాశాలలు, పరిశోధనా కేంద్రాలు ఏర్పడి రాయలసీమ వ్యవసాయ రంగానికి దిశానిర్దేశం చేసే కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉందని బొజ్జా వివరించారు. ఏదేమైనా, ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం అంశాన్ని కేంద్రం ముందు ఉంచిన నేపథ్యంలో, ఈ విశ్వవిద్యాలయాన్ని తప్పనిసరిగా రాయలసీమలో, ముఖ్యంగా జూపాడు బంగ్లా ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నామని బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. అదేవిధంగా, రాయలసీమ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి, జూపాడు బంగ్లా వద్దే ఈ జాతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బాధ్యత తమదేనని గుర్తించాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, న్యాయవాది అసదుల్లా, భాస్కర్ రెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, కొమ్మా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను గుర్తించిన మంత్రి ఫరూక్.

## జిల్లా కార్యదర్శిగా బి. సౌభాగ్య నియామకం. -మంత్రి కలిసి ధన్యవాదాలు తెలిపిన బి.సౌభాగ్య.



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నిబద్ధత కల్గిన కార్యకర్తను రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ గుర్తించి,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శిగా నియమించడం అభినందనీయమని పార్టీ శ్రేణులు కొనియాడుతున్నాయి.నంద్యాల పట్టణం వైఎస్ఆర్ నగర్ 38వ వార్డు నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ,ప్రజలను సమన్వయం చేసి,పార్టీ బలోపేతానికి కృషి చేసిన బి.సౌభాగ్యకు జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూతనంగా నియామితులైన జిల్లా కార్యదర్శి బి.సౌభాగ్య మంత్రి ఫరూక్ ను క్యాంపు కార్యాలయంలో టిడిపి లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు నందము బాబురావు,బుగ్గ రాముడు,ప్రసాద్ రెడ్డి,మహేష్,మరాఠీ సూరి మరియు టిడిపి నాయకులతో మర్యాదపూర్వకంగా పూల బొకే మరియు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీలో ప్రతి నిజాయితీ గల కార్యకర్తకు అధినేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తగిన గుర్తింపు,బాధ్యతలు తప్పక లభిస్తాయని స్పష్టం చేశారు.పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసిన కార్యకర్తలే భవిష్యత్తులో పార్టీకి బలమైన పునాదులు అవుతారని తెలిపారు.జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బి.సౌభాగ్య మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి, అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు మరియు,మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో టిడిపి పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని,తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఏ వంతుగా సర్వశక్తుల కృషి చేస్తానని,కార్యకర్తల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. ఈ నియామకం ద్వారా నంద్యాల జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కానుందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# అతి తక్కువ బరువు .. ఎత్తు లేని పిల్లలు ఉండకూడదు

## ఐసిడిఎస్ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో వచ్చే 6 నెలల్లో వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు, అతి తక్కువ బరువు ఉన్నవారు ఎవరూ ఉండరాదని, పిల్లలందరి ఆరోగ్యం మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను వ్యక్తిగతంగా చూడాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో జిల్లాలో అంగన్వాడి కార్యకర్తలు 37, సహాయకులు 81 ఖాళీల భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరగగా, నిబంధనల మేరకు వాటి భర్తీకి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, సిడిపివోలు వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లల కేసులను పరిశీలిస్తున్నారా అంటూ ఆరా తీశారు. ఆన్లైన్ నంబర్ కు మీరు చెప్పే అంకెలకు తేడా ఉన్నాయని, వాటిని సరిచేయలన్నారు. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లల, ఎత్తు, బరువు కేసులను ఎలా తగ్గించగలిగారు అంటూ అడిగి తెలుసుకున్నారు. మీరు వ్యక్తిగతంగా తల్లిదండ్రులతో మాట్లాడారా, ఎన్ని సార్లు వారి ఇంటికి వెళ్లారు, ఎలా తగ్గిస్తారు అంటూ ప్రశ్నించారు. ప్రతి సీడీపీఓ స్థాయిలో సూపర్వైజర్లు మాట్లాడితే తల్లిదండ్రులు వారి పిల్లలను బాగు చేసుకుంటారని, వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లల కేసుల నంబర్ల నమోదులో ఎలాంటి తప్పు చేయరాదన్నారు. 0–5 ఏళ్లలోపు పిల్లలకు సంబంధించి వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలకు సంబంధించి అక్టోబర్ నెలలో 2,531 కేసులు ఉండగా, నవంబర్ నెలకు 1,788 కేసులకు తగ్గాయని, శామ్ కు సంబంధించి అక్టోబర్ నెలలో 904 కేసుల నుంచి నవంబర్ నెలకు 701 కేసులకు తగ్గాయని, సివియర్లీ అండర్ వెయిట్ కు సంబంధించి అక్టోబర్ నెలలో 891 కేసులు ఉండగా, నవంబర్ నెలకు 671 కేసులకు తగ్గాయన్నారు. ఇదే విధంగా కష్టపడి పని చేస్తే 6 నెలల కాలంలో మార్పులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు. తల్లులకు తగిన ప్రిస్క్రిప్షన్స్ ఇవ్వాలన్నారు. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు, అతి తక్కువ బరువు ఉన్నవారి ఇంటి పక్కనే బాగా ఆరోగ్యంగా ఉన్న తల్లి, పిల్లలను గుర్తించాలని, వారిద్దరిని కలిపి మాట్లాడించాలని, పక్కనున్న వారితో మాట్లాడితే వారి ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను వ్యక్తిగతంగా చూడాలని, దానిని కొనసాగించాలన్నారు. సిడిపిఓలు వారి పరిధిలో రోజువారిగా మానిటర్ బాగా చేయాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సూపర్వైజర్లు వారి పరిధిలోనే ప్రతి ఒక్క పిల్లల గురించి తెలియాలని, సిడిపిఓలు గురించి కూడా తెలుసుకోవాలని, చేస్తున్న పనిలో ఆసక్తి ఉండాలని, పిల్లల తల్లుల కన్నా మీకే అన్ని విషయాలు తెలియాలని, అప్పుడే పిల్లలను బాగు చేయించగలరన్నారు. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లల ఆరోగ్యం మరింత మెరుగుపడేందుకు సీడీపీఓలు, సూపర్ వైజర్లు నూతన సాంకేతికతతో ఆలోచనలు చేయాలని, దానిని సజావుగా అమలు చేసిన వారి ఆలోచనలను ఇతర చోట్ల అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి ఉద్యోగులతో నిత్యం మానిటర్ చేయాలని, లేకపోతే సీడీపీఓలు, సూపర్వైజర్లపై చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎలాంటి దయాదాక్షిణ్యం చూపించమన్నారు. ఆయా కేసులకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు. పిల్లల ఎత్తుకు తగ్గ బరువు సరిగా వేయాలని, ఇందులో ఎలాంటి పరిస్థితుల్లోనూ తప్పు నమోదు చేయరాదన్నారు. టిహెచ్ఆర్ డిస్ట్రిబ్యూషన్ లో లోటుపాట్లు లేకుండా సకాలంలో కిట్స్, పాలు మరియు గుడ్లు, అన్ని వంద శాతం సరఫరా చేయాలని కాంట్రాక్టర్ ని మరియు డిఎస్ఓని ఆదేశించారు. బాలసంజీవని కిట్లను సక్రమంగా అందించకపోతే ఫెనాల్టీలు వేయాలన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా రూపొందించిన “బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్” అనే పోస్టర్ ను, అనంతపురం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో భారత్ బాలశక్తి ఏ 2047, “వీర్ బాల్ దివస్” 2025 వేడుకలకు సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, ఐసిడిఎస్ శాఖ డిస్ట్రిక్ మిషన్ వాత్సల్య %ల% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, డిసిపిఓ మంజునాథ్, సిడిపివోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు..: ఏ ఓ

**మహానంది, డిసెంబర్26,( రిపబ్లిక్ న్యూస్)**




యూరియా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాల డీలర్లు యూరియా ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగినది. యూరియా నిలువల సమాచారానికి సంబంధించిన ఫ్లెక్సీ బోర్డులను దుకాణం ముందు ప్రతిరోజు ఉంచాలని డీలర్లను హెచ్చరించడం జరిగినది. స్టాక్ బోర్డులో యూరియా మరియు ఇతర ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరచాలని, రైతులకు బిల్లులు ఇవ్వాలని తెలియజేయడం జరిగినది. ఎరువుల అమ్మకపు వివరాలను ఎప్పటికప్పుడు ఈపాస్ మిషన్ లో అప్డేట్ చేయాలని తెలియజేయడం జరిగినది. అనుమతులు ఉన్న ఎరువులు మరియు పురుగుమందులను మాత్రమే అమ్మాలని ఆదేశించడం జరిగినది

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**మహానంది, డిసెంబర్26,( రిపబ్లిక్ న్యూస్).**

మహానంది మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం సాదాసీదాగా సాగింది. మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు వెంకట లక్ష్మీ నరసమ్మ అధ్యక్షతన మండలంలోని తిమ్మాపురం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు, రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడమే తమ ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామాల్లో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామాల్లోని రైతులు రబీ సీజన్లో వేసిన పంటలకు సంబంధించి ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాల్సి ఉంటుంది




అన్నారు. ఎంఈఓ రామసుబ్బయ్య మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న జడ్పీ పాఠశాలలో గదులు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయడానికి లేదా తొలగించి వాటి స్థానంలో కొత్తవి నిర్మించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. పి ఆర్ ఏ ఈ వెంకట్ రాముడు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపమని వాటికి సంబంధించి నిధులు కూడా మంజూరు అయ్యాయని ప్రస్తుతం టెండర్ల దశలో ఉన్నట్లు తెలిపారు. గాజుల పల్లె, గోపవరం, బుక్కాపురం, తదితర గ్రామాలకు 36 లక్షల చొప్పున 15వ ఆర్థిక ఫైనాన్స్ నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. మండల తాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ సెల్ ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. ఇక్కడ పరిష్కారం కానీ వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఎంపీడీవో దౌలత్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామన్నారు. వీరితో పాటు వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసి మహేశ్వర్ రెడ్డి, ఎంపిటిసిలు మరియు సర్పంచులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో రూ.9 లక్షలతో నిర్మించిన

# ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**

**పార్లమెంట్ నిధులతో ఆర్టీసీ ప్రయాణికులు, కార్మికులకు ఉచిత శుద్ధి నీరు**

**నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి**

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(పబ్లిక్ న్యూస్):**

నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు పార్లమెంట్ నిధులతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ఆర్టీసీ ప్రయాణికులు, కార్మికులకు శుద్ధి చేసిన మంచినీరు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల జిల్లా బస్ కాంప్లెక్స్‌లో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ బస్టాండ్ నుంచి ప్రతిరోజూ సుమారు 22 వేల మందికి పైగా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎంపీ డా. బైరెడ్డి శబరి



ఎప్పుడూ అభివృద్ధి ప్రతిపాదనలు సమర్పిస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో పెయింటింగ్, డ్రైనేజీ మరమ్మతులు, టాయిలెట్ల పునరుద్ధరణ, సరైన పార్కింగ్ సదుపాయాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాంప్లెక్స్‌లోని దుకాణదారులు ఎంఆర్పీ ధరకే వస్తువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక నెల వ్యవధిలో బస్టాండ్ రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు.ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరి మాట్లాడుతూ, శుద్ధి చేసిన మంచినీటితో సుమారు 60 శాతం రోగాలను నివారించవచ్చని పేర్కొన్నారు. కలుషిత నీరే అనేక వ్యాధులకు కారణమని, అందువల్ల ప్రజలకు శుద్ధి చేసిన నీరు అందించడమే లక్ష్యంగా ఎంపీ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో అవసరం ఉన్న ప్రతి గ్రామంలో ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ఉచితంగా శుద్ధి చేసిన నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు ఎక్కువ ధర చెల్లించి వాటర్ బాటిళ్లు కొనుగోలు చేయాల్సి వస్తున్న పరిస్థితిని గమనించి, ప్రయాణికులు మరియు ఆర్టీసీ కార్మికుల అభ్యర్థన మేరకు రూ.9 లక్షల ఎంపీ నిధులతో నూతన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి ఉచితంగా నీరు అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలపై ఎంపీ డా. బైరెడ్డి శబరికి వినతి పత్రాలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, ఆర్టీసీ డిపిటీసి రజియా సుల్తానా, ఆర్టీసీ డిపో మేనేజర్ జె.వి. మాధవిలత, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ ఈ. శ్రీనివాసులు, డీఈఈ శివమోహన్, ట్రాఫిక్ సీఐ చాన్ బాషా, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, మినరల్ వాటర్ ప్లాంట్ కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో సి పి ఐ వేడుకలు



**మహానంది, డిసెంబర్26, (రిపబ్లిక్ న్యూస్).** మహానంది మండలంలో సిపిఐ పార్టీ వేడుకలు నిర్వహించింది. శుక్రవారం బుక్కాపురం, అబ్బీపురం, మహానంది, శ్రీనగరం గ్రామాలలో వేడుకలు నిర్వహించి జెండావిష్కరణ చేశారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అయిందని జిల్లా కార్యదర్శి రంగనాయుడు తెలిపారు. పేదలకు అండగా నిలబడి ఉండేందుకు ఇంటిస్థలం, జీవనోపాధికి పొలం పార్టీ తరఫున పోరాడి పేదవారికి అందేలా కృషిచేసిన పార్టీ సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సామేలు, సహాయకార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రాజు, గురుమూర్తి, దస్తగిరి, రాజేశ్వరయ్య, వలి, లక్ష్మీదేవి, నాగరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటోళ్ల జన బాట



**మహానంది, డిసెంబర్26,( రిపబ్లిక్ న్యూస్).** కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మహానంది మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. మండలంలోని అల్లినగరం గ్రామంలో ఎస్ ఈ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా వారంలో ప్రతి మంగళ ,శుక్రవారం నందు మండలంలోని రెండు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్న, లూప్ లైన్ కారణంగా తరచూ విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతున్న వాటిని గుర్తించి మార్పులు చేర్పులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట నూతన లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పాత వాటిని తొలగించి మరమ్మతులు చేపట్టి గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను తొలగించి వాటి స్థానంలో 100 కెవి ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి త్రీఫేస్ కరెంటు గ్రామంలో అందుబాటులో ఉండే విధంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద మండలంలో సీతారామపురం గ్రామం ఎంపిక అయిందన్నారు. మిగతా గ్రామాల్లో కూడా దశలవారీగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను తొలగించి వాటి స్థానంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## యాళ్లూరు లో రూ.5.33 కోట్లతో నిర్మించిన

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం

**మంత్రులు ఎన్.ఎం.డి. ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(పబ్లిక్ న్యూస్):**

నంద్యాల నియోజకవర్గం, గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో రూ.5.33 కోట్ల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, రాష్ట్ర రోడ్లు %ఉ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా. బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నాబార్డ్ నిధులు రూ.5.33 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఒక్క నంద్యాల జిల్లాలోనే రూ.150 నుంచి రూ.160 కోట్ల వ్యయంతో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందనే భ్రమలో ప్రజలు ఉండవద్దని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ నేడు అత్యాధునిక వైద్య పరికరాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్యులతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని మంత్రులు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఆసుపత్రులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణాలపై గొప్పలు చెప్పుకున్నప్పటికీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యారని తెలిపారు. యాళ్లూరు గ్రామంలో ఆసుపత్రి నిర్మాణానికి స్థలం అందించిన దాతలకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాలకు కేంద్రంగా ఉన్న యాళ్లూరులో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గతంలో అత్యవసర వైద్య సేవల కోసం నంద్యాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం తగ్గుతుందని అన్నారు. నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రులు స్పష్టం చేశారు. ప్రజలు ఆహార నియమాలతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రూ.5.33 కోట్లతో అధునాతన వైద్య పరికరాలతో కూడిన 30 పడకల




కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించామని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మదర్ అండ్ చైల్డ్ సర్వీసెస్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, డెంటల్ సర్వీసెస్, ఫిజియోథెరపీ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), 19 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్‌సీలు), 11 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 2 ఏరియా ఆసుపత్రులు ప్రజలకు సేవలందిస్తున్నాయని వివరించారు. ఆధునిక జీవనశైలి కారణంగా అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెడ్ సామర్థ్యం పెంపు అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ లలిత, హెచ్‌డీఎస్ సభ్యుడు వెంకట్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా. శ్రీరామ్ కుమార్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్డింగ్స్ యాక్ట్ ప్రకారం భవన నిర్మాణ కార్మికులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-బాల కార్మికుల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యాక్ట్ ప్రకారం పది మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ప్రతి భవన నిర్మాణ పనిస్థలంలో పనిచేసే కార్మికులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం%-%1996, సెస్ నియమాలు%-%1998పై జిల్లా స్థాయి కో%-%ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ బషీరున్నిసా బేగం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, బిల్డింగ్ యాక్ట్ చట్టం ప్రకారం పది మందికి మించి కార్మికులు పనిచేసే ప్రతి నిర్మాణ పనిస్థలాన్ని తప్పనిసరిగా 'మీ సేవ' ద్వారా నమోదు చేయించుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణ సెస్ వసూలు విషయంలో ప్రతి నెల 10వ తేదీ లోగా సెస్ జమ అయ్యేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జనవరి 1 నుంచి నవంబర్ వరకు ఇప్పటివరకు పబ్లిక్ నిర్మాణాల నుంచి రూ. 9,21,72,426/- మరియు ప్రైవేట్ నిర్మాణాల నుంచి రూ.1,96,77,308/- సెస్ వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 20 మందికి మించి కార్మికులు పనిచేస్తున్న ప్రతి సంస్థలో కార్మికులందరూ ఈపీఎఫ్ఓ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ఇది అత్యంత అవసరమని పేర్కొన్నారు.బాల కార్మికుల చట్టంపై మాట్లాడుతూ, హానికరం కాని కర్మాగారాల్లో 14 సంవత్సరాల లోపు, ప్రమాదకరమైన కర్మాగారాల్లో 18 సంవత్సరాల లోపు బాల కార్మికులు పనిచేయకుండా కఠినంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల కార్మికులు ఉన్నట్లు గుర్తించిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్ 1098కు సమాచారం ఇస్తే తక్షణమే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్మికుల చట్టాల ప్రకారం కార్మికులకు కనీస వేతనం, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ సౌకర్యాలు తప్పనిసరిగా అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీటీఓ లక్ష్మీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కార్మిక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

# క్రిస్మస్ పండగ సంబరాల్లో పాల్గొన్న

## పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్.లిగొల్ల నాగోల్ల విజయలక్ష్మి



**ఆందోల్ డిసెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ మండల్ పోతిరెడ్డిపల్లి గ్రామంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చర్చి ఆవరణలో నిర్వహించిన కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా గొల్ల నాగోల్ల విజయలక్ష్మి హాజరయ్యారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని కుల మతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషంగా భావించారు. క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడు, ఆయన అందరి ఆరాధనలు అందే విధంగా సాటి మనుషుల ప్రేమ, కరుణ, దయ, సాహసం, అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండగ సారాంశం అని ఆయన పేర్కొన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలలో సర్పంచ్ గొల్ల నాగోల్ల విజయలక్ష్మి చర్చిలో ఉన్న క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని సర్పంచ్ గొల్ల నాగోల్ల విజయలక్ష్మి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల నాగోల్ల విజయలక్ష్మి, నాయకులు , వెంకట్ ,గ్రామ ప్రజలు ,క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యం గా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన చౌటకుర్ గ్రామ సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి



**ఆందోల్ డిసెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**చౌటాకుర్ గ్రామ సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించి న మరుసటి రోజు నుంచి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంమే కాకుండా తేదీ 24 డిసెంబర్ రోజున గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చడం కోసం తన సొంత నిధులతో ఆరు బోర్లు వేయించడం జరిగింది అదేవిధంగా ఈరోజు గ్రామంలో డ్రైనేజీ మురికి కాల్వలను శుభ్రం చేయడం కోసం 20 మంది కూలీలను పెట్టి గ్రామంలో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయడంలో నిమగ్నమయ్యారు గ్రామంలో ఉదయం లేవగానే గ్రామ ప్రజలతో ఎక్కడ ఎక్కడ సమస్యలు ఉన్నాయో అక్కడ కలియ తిరుగుతూ తక్షణమే సమస్యలు పరిష్కరించే విధంగా డ్రైనేజీ మురికి కాలువలు గాని వర్షం పడితే నీళ్లు నిలువ ఉండే స్థలాన్ని గుర్తిస్తూ వాటిని వెంటనే సమస్యలు లేకుండా తీర్చిదిద్దాల్సిన అవసరం మనపై ఎంతో ఉన్నదని గ్రామ ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని పనులు చేస్తున్న విధానాలను బట్టి గ్రామ ప్రజలు మనకు అన్ని విధాల వాళ్ల సాయ సహకారాలతో మనం చేస్తున్న కార్యక్రమాలకు ఏ లాంటి లోటుపాట్లు లేకుండా పూర్తిగా గ్రామ ప్రజలకు మనం అంకితభావంతో పనిచేస్తూ మరి ఇంకెన్నో కార్యక్రమాలు మనం చేయవలసిన బాధ్యత మనపై ఉంచిన నమ్మకాన్ని తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత మనపై ఉన్నది అని తన వెంబడి ఉన్న ఏంరా కార్యకర్తలకు తెలపడం జరిగింది

# కొండగట్టు ఘాట్ రోడ్ పై ఆటో బోల్తా నలుగురికి గాయాలు





**రాయికల్ పట్టణం డిసెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఘాట్ రోడ్ లో ప్రమాదము జరిగింది తిరుగు ప్రయాణవుతున్న భక్తుల ఆటో బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడి నలుగురు గాయాలు సంఘటన స్థలానికి మల్యాల సీఐ చేరుకొని పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు గాయలయినా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తర లిశీచారు

# జగిత్యాల నియోజకవర్గం లో పలు చర్చిలలో ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## --మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**రాయికల్ పట్టణం డిసెంబర్26( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల నియోజకవర్గం లో క్రిస్మస్ సందర్భంగా పలు చర్చిలాలో ప్రజలతో కలిసి పార్థనాలు జర్పినమాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల పట్టణములో మిషన్ కాంపౌండ్ గోవింద్ పల్లె, దరూరు క్యాంప్, రాయికల్ మండలంలో కుమ్మరి పెల్లి గ్రామంలోసీయోను పార్థన మందిరం లో పాస్టర్ అందరి చే పార్థన చేసి కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు మాజీ మంత్రి జీవన్రెడ్డి తెలిపారు ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ కరుణ సహనం నేర్పిన దేవుడు ఏసుక్రీస్తు అని అన్నారు గోవింద్ పల్లె లో2026నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించినా జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుమ్మరిపెల్లి సర్పంచ్ గుమ్మడి సంతోష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి జగిత్యాల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ మైనార్టీ యువజన ఉపాధ్యక్షులు మున్నుబాయి కుమ్మరి పెల్లి మాజీ సర్పంచ్ గుమ్మడి బుమయ్య జగిత్యాల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దులా శివకుమార్రాయికల్ మాజీ ఉప సర్పంచ్ బాపూరావు నర్సయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని బుమయ్య తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ కిసాన్ గ్రామీణ మేళాకు

# శివాజీ రైతు గోనెరెడ్డి రాయికల్ రైతులు







**రాయికల్ పట్టణం డిసెంబర్26( రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ కిసాన్ జాగారణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ గ్రామీణ మేళాకు శివాజీ రైతు గోనెరెడ్డి సంఘం రాయికల్ కి చెందిన 20 మంది రైతులు హాజరైనారు ఈ మేళా లో రైతుబాగుకై పల్లె ప్రగతికై రైతు ఆదాయ పెంపుకైకొత్త కొత్త సాంకేతిక విషయాలపై ఈ మేళాలో రైతులకు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఉత్పత్తులు, మరియు పనిముట్ల, విత్తనాల కంపెనీల ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు అదేవిధంగా రైతులకు కొన్ని కంపెనీల విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, మరియు ఇతర వస్తువులను తక్కువ ధరలకే అందజేశారు ఈ సందర్భంగా శివాజి రైతు సంఘం సభ్యులు ఈ కార్యక్రమ నిర్వహాకులు జాతీయ కిసాన్ సంఘ్ జాతీయ నాయకులు పొలసాని సుగుణకర్ రావు ని సన్మానించారుఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డైరెక్టర్ పడిగెల రవీందర్ రెడ్డి ,పాతూరి రమాపతి రెడ్డి, మోటకాడి మోహన్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి ,కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కడపటి రాజేందర్ రెడ్డి, పాతూరి జలపతి రెడ్డి ,జిల్లాల గంగారెడ్డి ,జిల్లాల సుధాకర్ రెడ్డి ,జిల్లాల సతీష్ రెడ్డి, పడిగెల కిషోర్ రెడ్డి, లక్కాడి శ్రీనివాస్ రెడ్డి ,పటేల్ గంగారెడ్డి, కడపటి మోహన్ రెడ్డి ,తురగ నవీన్ రెడ్డి, కుర్మ సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు

# టేక్మాల్ మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

## పరిశీలించిన కలెక్టర్మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
వైద్యులు అందుబాటులో ఉండి.. సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. టేక్మాల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శు క్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, , ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? . అని అడిగి తెలుసుకున్నారు అనంతరం



కలెక్టర్ మాట్లాడుతూజిల్లా ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని వ్యాధుల




నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాయికల్ పెద్ద చెరువులో చనిపోయిన వల్గొండ కుర్ర మల్లేశం గా గుర్తింపు

## మా తమ్ముని ఎవరు హత్య చేసి చెరువులో పారేశారు: నవ్య

**రాయికల్ పట్టణం**
**డిసెంబర్ 26( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పెద్ద చెరువులో రెండు రోజుల క్రితం కనిపించిన మృతదేహం మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామానికి చెందిన కుర్ర మల్లేష్ 22 గా పోలీసులు గుర్తించారు శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు కుటుంబ సభ్యుల కథనము ప్రకారం వాల్గొండకు చెందిన కుర్ర మల్లేశం చిన్నతనంలో తల్లి నర్సు తల్లి పోచయ్య లు చనిపోయారు మల్లేశము అక్క నవ్యతో కలిసి పని చేసుకుంటున్నాడు నవ్యకు రాయికల్ మండలం ఇటిక్యాల కు చెందిన వ్యక్తితో వివాహం అయింది



అప్పటినుండి మల్లేష్ రాయికల్లో ఓ కాంట్రాక్టర్ వద్ద రోడ్డు పనులు



చూసుకుంటూ ఉపాది పొందు తున్నాడు ఇదిలా ఉండగా ఈనెల 11న గ్రామపంచాయతీ ఎన్నికల్లో వాల్గొండలో ఓటు హక్కు వినియోగించుకొని ఇటిక్యాలకు వెళ్లారు ఆ సమయంలో అక్క నవ్య రాయికల్ కు వచ్చింది దీంతో మల్లేష్ తిరిగి కాంట్రాక్టర్ వద్దకు వెళ్లినట్టు నవ్య భావించింది మల్లెశాము చెరువులో శవమై కనిపించడంతో బోరుణ విలిపించింది తన తమ్ముడు ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని ఎవరో హత్య చేసి ఉంటారని నవ్య పోలీసులకు పిర్యాదు చేసింది ఈ మేరకు పోలీసులు మల్లేష్ ఆత్మహత్య చేసుకున్నాడ?హత్య గురయ్యాడా?? అనే కోణంలో రాయికల్ ఎస్సై సుధీర్ రావుకేసు బుక్ చేసి దర్యాప్తు చేస్తున్నరు

# కార్యకర్తలకు అండగా ఉంటా

## వారిపై తప్పుడు కేసులు బనాయిస్తే తాటతీస్తా: ముక్కా






**ఓబులవారిపల్లి డిసెంబరు 26 రిపబ్లిక్ న్యూస్.**
పెనగలూరు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై ఎవరైనా తప్పుడు కేసులు బనాయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన వారికి భరోసా ఇచ్చారు
కార్యకర్తల భద్రతే మా పార్టీ బాధ్యతని గతంలో లాగా కార్యకర్తలను ఇబ్బంది పెట్టే ప్రయత్నాం చేస్తే సహించేది లేదని ముక్కా రూపానంద రెడ్డి ప్రత్యర్థులను హెచ్చరించారు,
మా కార్యకర్తలపై అత్యర్థులు ఎవరైనా తప్పుడు కేసులు పెడితే తాటతీస్తానని ఈ సమావేశంలోకార్యకర్తలకు అండగా ప్రత్యర్థులకు హెచ్చరిక జారీ చేశారు
అనంతరం పెనగలూరు మండలం నాయకులతో మాట్లాడుతూ ఈ మండలంలో పార్టీని గ్రామస్థాయి నుండి చేయాలని అందుకు మీరందరూ గట్టిగా కృషి చేయాలని మీకు ఎలాంటి సహాయం కావాల్సిన పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు,
పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు ముందుకు సాగాలని ఆయన కోరారు
ఈ సమావేశంలో గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి అంశాలను సవివరంగా నోట్ చేసుకున్నారు.
గ్రామాల్లోని వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, గ్రావెల్ రోడ్లు, పాఠశాలలకు సంబంధించిన సమస్యలు, పంచాయతీ స్థాయి సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అభివృద్ధికి ఇంకా ఏమేమి అవసరమో నాయకుల నుంచి వివరాలు సేకరించారు. అలాగే గ్రామాల ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు ఎలా సాధించాలన్న అంశాలపై కూడా చర్చ జరిపారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించే దిశగా ప్రణాళిక రూపొందించుకోని చర్యలు తీసుకుంటామన్నారు,
. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇటువంటి సమావేశాలు నిరంతరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు.
మనందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం



చేయాలి. కార్యకర్తలే పార్టీకి ప్రాణం. వారి వెంట నేను ఎల్లప్పుడూ ఉంటానుఅని ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీని ప్రజల మధ్య మరింత బలంగా తీసుకెళ్లేందుకు కార్యకర్తల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సమావేశానికి పెనగలూరు మండలానికి చెందిన గ్రామ, పంచాయతీ నాయకులు మరియు టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రైల్వే కోడూరులో శత వార్షికోత్సవాలను

# ఘనంగా నిర్వహించిన సిపిఐ.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 26 రిపబ్లిక్ న్యూస్.** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాలను శుక్రవారం రైల్వే కోడూరులో ఘనంగా నిర్వహించడం జరిగినది, రైల్వేకోడూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది,పార్టీ కార్యాలయం దగ్గర నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, గాంధీ సర్కిల్ దగ్గర ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ జెండాలను ఎగరవేయడం జరిగినది,ఈ కార్యక్రమానికి బి కే యం యు జిల్లా అధ్యక్షులు పండు గోల మని, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎన్ సరోజనమ్మ,గానిగిపెంట ఆదినారాయణ, రాజ బోయిన సెల్వన్ కుమార్ . వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య. డి హెచ్ పి ఎస్ కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మోడీ శివయ్య. ఏ ఐ వై ఎఫ్ రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి నరసయ్య. డి హెచ్ పి ఎస్.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వరరావు. పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య. ఎం గంగాధర్. పండు గోలమని మాట్లాడుతూ 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో పార్టీ ఆవిర్భవించినదన్నారు, సీపీఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అనిదేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమే అన్నారు దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారు జైలుకెళ్లారు ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారు ఆ పోరాటంలో పాల్గొన్న వారందరినీ స్వాతంత్ర సమరయోధులుగా దేశం గుర్తించిందన్నారు,పేదల హక్కుల కోసం భూముల కోసం, భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు స్వాతంత్ర్యానంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తుందన్నారు, ఈ ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకే తగ్గిందని అన్నారుఈ కార్యక్రమంలో పెనమలూరు మండల పార్టీ సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ. చిట్వేలి మండల నాయకులు తిప్పన ప్రసాద్.సిపిఐ కార్యకర్తలు స్వీటు పంచుకుంటూ అంగ రంగ వైభవంగా జెండా ఆవిష్కరణలు చేసుకోవడం జరిగినది

## సిరికొండ సర్పంచ్ బొడ్డు.దత్తును సన్మానించిన ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి.కృష్ణారావు.





**సిరికొండ 26 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో రత్న గార్డెన్ లో ఏర్పాటు చేసిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా నూతనంగా ఎన్నికైన సర్పంచుల పై బాధ్యత ఉందని ఆయన అన్నారు. యువకులు రాజకీయంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈ స్థానిక సంస్థలలో చాలామంది యువకులు సర్పంచ్ లుగా గెలిచారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బొడ్డు దత్తును ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొన్నందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరచి గెలిపించినందుకు వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి సిరికొండ మండల అధ్యక్షులు షేక్.ఇమామ్, 1వ వార్డు సభ్యులుగా గెలిచిన షేక్.ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచం.లక్ష్మణ్, బొడ్డు.నవీన్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

## కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర

**శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం**

**మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..**

**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..**

**ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..**

**సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..**

**పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..**

**30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..**

**అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క**



**ములుగు, డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్దాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని

మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గ్దదె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్ఛ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు.గ్దదెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మద్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి

తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# ఆరావళిపై వెనక్కి తగ్గిన కేంద్రం

**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
ఆరావళిపై సాగుతున్న అరాచకంపై ప్రజలు మేల్కొని ఉద్యమబాట పట్టడంతో కథ అడ్డం తిరిగింది. అంటే ప్రజా ఉద్యమాలకు బలం ఉందని తేలింది. ప్రజా ఉద్యమాలను న్యాయస్థానాలు సైతం అంగీకరిస్తున్నాయి. అందువల్ల సమస్యలపై ముఖ్యంగా పర్యావరణ సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని ఆరావాళి మనకు హెచ్చరించింది. ఇది ఆరంభంగా తీసుకోవాలి. దేశంలో ఎక్కడిక్కడ ప్రజలు దేశ పర్యావరణ విధ్వంసంపై ఉద్యమించాలి. నదుల అనుసంధనం ద్వారా నీటి వృధాను అరికట్టేందుకు నడుం బిగించాలి. క్యాన్సర్ కారక పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. అన్నింటికి మించి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం అవసరం. ఇదంతా ఎందుకు చర్చించుకోవాలంటే ఆరావళిని కార్పోరేట్లకు ధారాదత్తం చేయాలన్న ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సుప్రీం ఆదేశాలతో అక్కడ తవ్వకాలకు స్వస్తి పలికింది. సహజసిద్దంగా, భారత్‌కు రక్షణ గోడలా ఉన్న ఆరావళి పర్వతాల్లో తవ్వకాలకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ అనుకూల మీడియా సైతం వ్యతిరేకించడం విశేషం. ప్రజాందోళనలు అంతకంతకూ మృగ్యమైపోతున్న ప్రస్తుత కాలంలో ఉదయ్‌పూర్ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం రాజుకోవడం, పర్యావరణవేత్తలు, సామాన్య ప్రజలు



అనే తేడా లేకుండా తమను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆరావళిని కాపాడేందుకు నడుం బిగించారు. కార్పొరేట్ లాభాలు తాత్కాలికమైనవి. పర్యావరణ నష్టాలు శాశ్వతమైనవని గుర్తించారు. అందుకే ఆరావళి జోలికి రాకుండా ఉద్యమించారు. ఢిల్లీ కాలుష్యంలో ఊపిరిసలుపక అవస్థలు పడుతున్న కేంద్ర పెద్దలు అరావళిని తమ తాబేదార్లకు తెగనమ్మే దిశగా అడుగులు వేయడం విస్మయం కలిగించక మానదు. ఎందుకంటే ఇప్పటికీ ఢిల్లీ కాలుష్య నివారణపై కదలిక కానరావడం లేదు. కాలుష్యం మూలాలను కనిపెట్టడం లేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా, ప్రజలు ఆందోళన చెందుతున్నా కార్యాచరణ శూన్యం ఈ దశలో ఆరావళిపై జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోవాల్సిందే. ఆలస్యంగానైనా లెంపలు వేసుకుని అరావళి రక్షణపై, ముఖ్యంగా గనుల తవ్వకంపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీచేయడం ప్రజాభీష్టానికి లభించిన ఘనవిజయంగా చూడాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని నిరూపితం అయ్యింది. ర్యావరణ పరిరక్షణకూ అప్రమత్తతే రక్షణ కవచమని ఇప్పుడు ఆరావళి సాక్షిగా తేలిపోయింది. ఆరావళి పర్వతాలకు ప్రస్తుతానికైతే ముప్పు తప్పింది. కార్పొరేట్ గద్దలకు ప్రకృతి సంపదను దోచిపెట్టాలన్న దురాలోచన వెనుకపట్టు పట్టింది. ఎత్తు పేరుతో పర్యావరణాన్ని చిత్తు చేయాలన్న ఎత్తుగడ ప్రజాగ్రహం ముందు వీగిపోయింది. ఎడతెగని రైతుల పోరాటం ఫలితంగా కార్పొరేట్లకు సాగును కట్టుబానిసను చేయాలన్న పన్నాగం విఫలమై నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నట్టే, దేశవ్యాప్తంగా రగులుతున్న ఆరావళి నిరసనలకు తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఎక్కడో పర్వతాలు, అడవులు.. ఎవరు తవ్వుకుంటే మనకేమిా అనుకునే రోజులు కావివి. భూమి మీద ఉండే ప్రతి పుట్టా, చెరువూ దేనికవే పర్యావరణ వ్యవస్థలకు ఆయువుగా నిలిచి ప్రాణాధారాలుగా పనిచేస్తాయి. భూమి మీదున్న అతిపురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళికి ఉన్న ప్రాముఖ్యం తెలియంది కాదు. మన పురాణాలు, ఉపనిషత్తులు, వేదాల్లో దీని ప్రస్తావన ఉంది. మన దేశానికి ఉత్తరాన పెట్టని కోటగోడలా నిలుస్తున్న హిమాలయాల కంటే ఆరావళి పర్వతాలే పురాతనమైనవి. దాదాపు 700 కిలోమీటర్ల పొడవున్న ఈ పర్వతశ్రేణి మరో రకంగా రక్షణ దుర్గంలా నిలుస్తున్నది. పడమర నుంచి తూర్పు ప్రాంతాలకు వీచే వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించి, థార్ ఎడారి విస్తరణకు లక్ష్మణరేఖలా నిలువడం దీని ప్రత్యేకత. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలను చల్లగా చూసే కొండదేవరగా ఆరావళిని చెప్పుకోవచ్చు. ఇక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ఊపిరితిత్తుల్లాంటివని చెప్పకతప్పదు. అలాంటి ఆరావళిని కార్పొరేట్, రియల్ ఎస్టేట్ శక్తులు ఇప్పటికే మైనింగ్‌తో, చెట్ల నరికివేతతో చెరపట్టి చేయాల్సిన నష్టం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు వేల ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్రం మరింతగా దూకుడు పెంచి తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని చూసింది. దీనివల్ల మనకు తీరని నష్టం అని తెలిసినా పట్టించుకోలేదు. ఆరావళిని అంగడి సరుకుగా మార్చేందుకు, గనుల తవ్వకానికి రాచబాట పరిచేందుకు మోదీ సర్కార్ చేసని ప్రయత్నాలపై దెబ్బపడింది. వంద మీటర్ల ఎత్తువరకు మాత్రమే తవ్వకాలు జరపొచ్చని, అంతకన్నా ఎత్తున్నవి మాత్రమే పర్వతాలుగా పరిగణించాలని వితండవాదం చేసింది. శాస్త్రీయ విధానంలో ఏది అడవి, ఏది కాదనేది తేల్చిచెప్పాల్సిన కేంద్రమే ఎత్తును బట్టి అనుమతులను నిర్ధారించడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి తోవ వేసింది. ఎత్తును బట్టి ఆరావళి పర్వతాలకు నిర్వచనమిచ్చే విధానాన్ని సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా నియమించిన కమిటీ కూడా తిరస్కరించింది. దాన్ని తోసిరాజని కోర్టు ముందు సలహాదారుగా ఆ ప్రతిపాదనే ఉంచి పక్కదారి పట్టించింది. అయితే ప్రజా ఉద్యమాన్ని కోర్టు కూడా పరిగణించింది. ఆరావాళి జోలికి వెళ్లవద్దని తేల్చింది. ఆయా రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఢిల్లీ కాలుష్యంపై ప్రజలు పోరాడాలి. అప్పుడే దేశానికి విముక్తి కలుగుతుంది. కాలుష్యంతో ఢిల్లీలో ఉండలేక పోతున్నానని కేంద్రమంత్రి నితిన గడ్కరీ స్వయంగా చెప్పడం చూస్తుంటే ఢిల్లీలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉన్నాయో గమనించవచ్చు. అందువల్ల కేంద్రమే స్వయంగా రంగంలోకి దిగి రాజధానిని కాలుష్యం నుంచి బయటపడేసే మార్గాలను వెతకాలి.

# అంతర్ జ్ఞానమే అందరికీ శ్రీరామరక్ష

## క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితికి చేరుస్తుంది -ప్రతి ఒక్కరూ కర్తవ్య నిర్దేశంతో ముందుకు సాగాలి

## భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**తిరుపతి డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
మనిషిలోని క్షమాగుణమే అతడిని ఉన్నత స్థితిలో నిలుపుతుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. భౌతిక అంశాల జ్ఞానాన్ని విజ్ఞానమని.. అంతర్ జ్ఞానాన్ని జ్ఞానమని అంటారని వివరించారు. విజ్ఞానంతో మాత్రమే కొట్టుకుపోకూడదని చెప్పారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనం లక్ష్యం జ్ఞానమని.. దీనిని ప్రపంచంలోని అందరికీ దగ్గర చేయాల్సి ఉందన్నారు. శుక్రవారం తిరుపతిలోని సంస్కృతి యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు జరగనున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌ను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, సీఎం చంద్రబాబు నాయుడితో కలిసి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ.. మనమంతా ఈ ప్రపంచానికి ఎంతో కొంత రుణపడి ఉన్నామన్నారు. మానసిక సంతృప్తి లేకపోతే ఎంత పొందినా సుఖం కలగదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమిా లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. 'సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందు కెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం' అని మోహన్ భాగవత్ అన్నారు.కొందరిలో ఎంత ఎదిగితే అంత అహంకారం



పెరుగుతుందని చెప్పారు. ప్రపంచానికి భారత్ ఎంతో కొంత ఇవ్వాలన్నారు. మనుషులందరికీ సౌఖ్యం, సదుపాయాలు కావాలని చెప్పారు. సుఖమనేది కేవలం భౌతికపరమైనదని ఆయన అభివర్ణించారు. సుఖ దు:ఖాలు తాత్కాలికమైనవన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అభివృద్ధితోపాటే వినాశనం సైతం వచ్చేసిందంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞానంతోనే మానవాళికి సదుపాయాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మనం పొందుతున్న వాటిలో రెండో కోణం కూడా ఉంటుందన్నారు. ఖచ్చితంగా ప్రపంచంలోనే భారత్ గొప్ప దేశం అవుతుందన్నారు. ప్రపంచంలో భారతదేశం ఉన్నత స్థితిలోకి రావడంతోపాటు.. ప్రపంచానికి మన దేశం ఏమి ఇవ్వగలమే అంశంపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఆయన సూచించారు. సృష్టిలో ప్రతి ఒక్కరికీ సుఖం కావాలన్నారు. మనిషి సాధించే జ్ఞానంతో సుఖాన్ని సాధించాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అభిప్రాయ పడ్డారు. ఆహారం, నిద్ర, మైధునం జంతువులకు ఆనందాన్ని ఇస్తాయని.. జంతువు కంటే మనిషి భిన్నమైన వాడని తెలిపారు. ఏ జంతువు ఆత్మహత్య చేసుకోదన్నారు. శరీరము, మనసు, బుద్ధి, ఆత్మ ఉన్నదని తెలిసిన వాడు మనిషని ఆయన తెలిపారు. భౌతిక అవసరాలు తీర్చుకోవడం మాత్రమే వికాసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో సుఖంగా ఉన్నవాళ్లు దుఃఖంతో ఉన్నవారంటూ రెండు వర్గాలుగా తయారు కాకూడదని హితవు పలికారు. మనుషులంతా సుఖంగా ఉండాలని కోరుకోవాలని.. అహంకారంతో ఉండకూడదని ఆయన సూచించారు. ఎవరికి ఏ భాష వచ్చొ ఆ భాషను ప్రజలకు అందుబాటులోకి తీసుకుపోవాల్సి ఉందని తెలిపారు. అప్పుడే అందరిలో బుద్ధి వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతీయుల డీఎన్ఏలో మాత్రమే ధర్మ దృష్టి ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత్ విశ్వ గురువు కావాలని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, ధర్మ జ్ఞానాల్లో సంపూర్ణంగా మనం ప్రపంచానికి శక్తిని..దృష్టిని.. ఇవ్వాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తెలిపారు.

# విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేయాలి

## బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి -నిమ్మకూరు పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భువనేశ్వరి

విజయవాడ **డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి అన్నారు. బాలికలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రోజు మీరు చేసే పనే రేపటి జీవితానికి దారి చూపుతుందని వెల్లడించారు. పెద్దపెద్ద నాయకులు చాలా కష్టపడి చదువుకున్నారని.. అన్ని ఉండి చదువుకునే వారిని కాకుండా పేదరికంలో ఉండి చదువుకునే వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శుక్రవారం నిమ్మకూరులో పర్యటించిన భువనమ్మ.. గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. వారితో తన బాల్య స్మృతులను పంచుకున్నారు. స్కూల్ చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చే సమయంలో జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో ప్రతిభ కనబర్చేలా అధ్యాపకులు చూడాలన్నారు. తాను నిమ్మకూరు రావడం స్వీట్ మెమొరీ అని.. ఇది తన తాత లక్ష్మయ్య ఊరు అని తెలిపారు. చిన్నపుడు సెలవులు వస్తే



అమ్మ తమను నిమ్మకూరుకు పంపేదని... వేసవి సెలవలకు ఇక్కడికే వచ్చే వాళ్ళమని చెప్పుకొచ్చారు. ఇక్కడ తన సోదరి శారద ఉండేదని.. ఆర్టీసీ బస్‌లో పామర్రు సినిమా వెళ్ళేవాళ్ళమంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కాలం మారుతుందని.. ఇప్పుడు ఫోన్, కార్లు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. నాన్న ఇంటింటికీ తిరిగి పాలు అమ్మి కష్టపడి పైకి వచ్చారని.. తాము ఈ స్థాయిలో ఉన్నాము అంటే తమ తల్లిదండ్రుల కష్టమని గర్వంగా చెప్పుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా చాలా కష్టపడి చదువుకున్నారని తెలిపారు. చంద్రబాబుపై నమ్మకంతో ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ఇంటింటికి రూ.15 వేలు ఇస్తామన్నారని.. 54 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఇస్తున్నారని.. ఇందుకోసం రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేస్తున్నామన్నారు. తమను నమ్మి ఎంతోమంది దాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఈరోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో ఉన్న సమస్యలను సీఎం, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని భువనేశ్వరి పేర్కొన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

# బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్

## : కేంద్రమంత్రి జితేంద్రసింగ్

తిరుపతి, **డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమిలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. తిరుపతి భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బ్జడెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం'అని జితేంద్రసింగ్ తెలిపారు.

# గుజరాత్ కచ్‌లో స్వల్ప భూ ప్రకంపనలు

గాంధీనగర్, **డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్‌లోని కచ్ జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించాయి. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రకంపనలు వచ్చాయి. ఈ భూ ప్రకంపనల తీవ్రత రిక్టర స్కేలుపై 4.4 గా నమోదు అయింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపల కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. 23.65 డిగ్రీల నార్త్ లాటిట్యూడ్, 70.23 ఈస్ట్ లాంగిట్యూడ్ మధ్య 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలు సంభవించిన వెంటనే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకపంనల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని ఉన్నతాధికారులు వివరించారు. మరోవైపు ఈ కచ్ జిల్లాలో తరచూ భూ ప్రకంపనలు సంభవిస్తున్న సంగతి తెలిసిందే. కానీ స్వల్ప భూ ప్రకంపనలతో ఇక్కడ భూకంపాలు సంభవిస్తున్నాయి. 2001లో గుజరాత్‌లో భారీ భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోగా.. లక్షలాది మంది గాయపడ్డారు. ఈ వరుస భూప్రకంపనల కారణంగా.. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

## పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి

న్యూఢిల్లీ, **డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్)::** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉపశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷ూఎ÷ ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.


# పరకామణి కేసు..

## తదుపరి విచారణ జనవరి 5వ తేదీకి వాయిదా

**డిసెంబర్ 26,(రిపబ్లిక్ న్యూస్):**
తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసు మరో కీలక దశకు చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు అతడి కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ మధ్యంతర నివేదికను సిద్ధం చేసి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ నేరుగా కోర్టుకు అందజేయడం విశేషం.ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని పూర్తిగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ వ్యవహారంలో మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తయినట్లు కనిపిస్తున్నప్పటికీ, ఇంకా కొన్ని కీలక అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్యంగా ఆస్తుల సమీకరణ, అక్రమ లావాదేవీలు, ఇతరుల పాత్రపై లోతైన విచారణ అవసరమని సూచించింది. తదుపరి విచారణను 2026 జనవరి 5వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

# 1000 కోట్ల క్లబ్‌లో 'ధురంధర్'..

## 2025 బాక్సాఫీస్ కింగ్‌గా రణ్‌వీర్ సింగ్!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. విడుదలైన 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.1,000 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని దాటింది. క్రిస్మస్ పర్వదినం (డిసెంబర్ 25) రోజున ఈ అరుదైన ఘనతను అందుకున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థలు జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ అధికారికంగా ప్రకటించాయి. దీంతో, ఈ క్లబ్‌లో చేరిన 9వ భారతీయ చిత్రంగా 'ధురంధర్' రికార్డు సృష్టించింది.

డిసెంబర్ 5న విడుదలైన ఈ సినిమా, తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లింది. ట్రేడ్ వర్గాల నివేదికల ప్రకారం, 21వ రోజు ముగిసేసరికి ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.1006.7 కోట్లు వసూలు చేసింది. ఇందులో భారతదేశం నుంచి రూ.668.80 కోట్ల నెట్ (రూ.789.18 కోట్ల గ్రాస్) వసూళ్లు రాగా, ఓవర్సీస్ మార్కెట్ల నుంచి రూ.217.50 కోట్లు వచ్చాయి. ఈ విజయంతో, 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'కాంతార: చాప్టర్ 1'ను 'ధురంధర్' అధిగమించింది.

ఈ విజయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ జియో స్టూడియోస్ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. "1000 కోట్ల క్లబ్‌లో గర్వంగా అడుగుపెట్టాం. 'ధురంధర్' ప్రభంజనం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోంది" అని పేర్కొంది. ఈ సినిమా విజయంపై చిత్ర పరిశ్రమ నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, దర్శకుడు ఆదిత్య ధర్‌ను ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. ఈ సినిమాకు లభిస్తున్న అద్భుతమైన స్పందనతో చిత్రబృందం సీక్వెల్‌ను కూడా ప్రకటించింది. 'ధురంధర్ పార్ట్ 2: ది రివెంజ్' పేరుతో రానున్న ఈ చిత్రాన్ని 2026 మార్చి 19న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సీక్వెల్‌ను హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనుండటం విశేషం. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రణ్‌వీర్‌తో పాటు అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, ఆర్. మాధవన్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ తన కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకుని, షారుఖ్ ఖాన్, ప్రభాస్ వంటి స్టార్ల సరసన నిలిచారు.

# నాగ చైతన్య కోసం సితార పెద్ద సెటప్..!



సితార ఎంటర్టైన్మెంట్స్ టాలీవుడ్ లో ప్రస్తుతం స్మాల్, మీడియం నుంచి భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్న నిర్మాణ సంస్థ. సూర్యదేవర నాగ వంశీ ఈ బ్యానర్ లో వరుస సినిమాలు నిర్మిస్తున్నారు. ఐతే ఈ బ్యానర్ లో మొదటి సినిమాగా వచ్చింది శైలజా రెడ్డి అల్లుడు. నాగ చైతన్య తోనే ఈ బ్యానర్ మొదలైంది. ఆ తర్వాత సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది. 2018లో నాగ చైతన్యతో శైలజా రెడ్డి అల్లుడు చేసిన సితార నాగ వంశీ ఈ ఏడేళ్లలో ఎన్నో సినిమాలు చేశారు. . నాగ చైతన్య 25వ సినిమా కోసం.. ఐతే మళ్లీ నాగ చైతన్యతో చేసే అవకాశం రాలేదు. నాగ చైతన్య కూడా తనతో బ్యానర్ మొదలు పెట్టి మరో సినిమా చేయట్లేదని నాగ వంశీని అడుగుతున్నాడట. ఐతే ఆ విషయాన్నే రీసెంట్ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు నాగ వంశీ. నాగ చైతన్య కోసం ఒక భారీ ప్లాన్ ఉందని అంటున్నారు నాగ వంశీ. నాగ చైతన్య 25వ సినిమా కోసం పెద్ద సెటప్ రెడీ చేస్తున్నామని అన్నారు. కుదిరితే 25వ సినిమా లేదంటే ఎప్పుడైనా సరే నాగ చైతన్యతో సినిమా మాత్రం వేరే లెవెల్ లో ఉంటుందని అంటున్నారు నాగ వంశీ. ఎందుకంటే తమ తొలి సినిమా హీరో కాబట్టి కచ్చితంగా అతని మీద స్పెషల్ ఇంట్రెస్ట్ ఉంటుంది. నాగ చైతన్య కూడా తండేల్ తర్వాత కెరీర్ మీద మరింత ఫోకస్ తో సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం కార్తీక్ దండుతో సినిమా చేస్తున్న చైతన్య నెక్స్ట్ సితార తో దాదాపు కన్ ఫర్మ్ అయినట్టే అని తెలుస్తుంది.

# డైరెక్టర్ తో పెళ్లి.. ?

## క్లారిటీ ఇచ్చిన బ్యూటీ!



సెలబ్రిటీలు ఎప్పుడైనా ఎవరితో అయినా కలిసి కనిపిస్తే చాలు.. వారి మధ్య ఎఫైర్ రూమర్స్ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఒక్కొక్కసారి ఆ రూమర్స్ నిజం అవుతాయి కూడా.. ఈ క్రమంలోనే తాజాగా ప్రముఖ హీరోయిన్ ఈషా రెబ్బా గురించి కూడా గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రూమర్స్ వైరల్ అవడంతో ఈ విషయాలపై ఆమె స్పందిస్తూ రూమర్స్ కి చెక్ పెట్టింది.

తెలుగమ్మాయిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఈమె గత కొద్ది రోజులుగా ప్రముఖ డైరెక్టర్, నటుడు అయిన తరుణ్ భాస్కర్ తో ప్రేమలో పడిందని, వివాహం కూడా చేసుకోబోతోంది అంటూ రూమర్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వీరిద్దరూ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ఓం శాంతి శాంతి శాంతి. ఇటు విడుదలకు దగ్గరవుతున్న నేపథ్యంలోనే.. వీరి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.. ఇకపోతే ఈ చిత్రానికి ఏ.ఆర్ సజీవ దర్శకత్వం వహిస్తూ ఉండగా.. ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది . వచ్చే ఏడాది జనవరి 23న థియేటర్లలోకి రాబోతోంది ఈ సినిమా. ఇటు సినిమాపై అంచనాలు పెరుగుతున్న నేపథ్యంలో.. మరోవైపు వీరిద్దరి మధ్య ప్రేమ, పెళ్లి అంటూ రూమర్లు జోరుగా వినిపిస్తున్నాయి. అలా ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారని.. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అంటూ వార్తలు ఊపందుకున్నాయి. దీనికి తోడు వీరిద్దరూ ఇటీవల తిరుమలలో కలిసి సందడి చేయగా.. అందుకు సంబంధించిన వీడియోలు , ఫోటోలు కూడా వైరల్ అవ్వడంతోనే ఈ వార్తలు మరింత బలంగా వినిపిస్తున్న కారణంగా.. తాజాగా తన ఇంస్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోని పంచుకుంది. ఎప్పుడు పెళ్లి చేసుకుంటారు? అని అడిగే వారికి సమాధానంగా ఒక వైరల్ మీమ్ వీడియోని పోస్ట్ చేసింది. ఇందులో ఒక రాజకీయ నాయకుడు ఇంగ్లీషు స్పీచ్ ని బ్యాగ్రౌండ్ లో ఉపయోగిస్తూ.." ఏ పనులు ఏ సమయంలో జరగాలో.. అవి ఆ సమయంలోనే జరిగి తీరుతాయి" అనే డైలాగ్ జత చేసింది. మొత్తానికైతే తన పెళ్లిని కాలమే నిర?యిస్తుందని.. పెళ్లికి ఇప్పట్లో తొందర ఏమీ లేదు అన్నట్లుగానే కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ వైరల్ మీమ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఒక్క వీడియోతో డైరెక్టర్ తో పెళ్లి పై క్లారిటీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఇన్ని రోజులు వస్తున్న రూమర్స్ కి చెక్ పెట్టింది. ఇక తాజాగా వీరు నటిస్తున్న ఓం శాంతి శాంతి శాంతి సినిమా విషయానికొస్తే.. ఈ సినిమా ఒక మలయాళ హిట్ మూవీకి రీమేక్ అన్నట్టు సమాచారం. మరి జనవరి 23న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# ట్రోల్స్ గురించి ఆలోచిస్తూ కూర్చోవద్దు : తేజ సజ్జా



తనపై వచ్చిన ట్రోల్స్‌పై యువ నటుడు తేజ సజ్జా స్పందించారు. పెద్ద పెద్ద హీరోలను కూడా ట్రోల్స్ చేస్తుంటారని, జాతీయ అవార్డులు వచ్చిన చిత్రాలపై కూడా విమర్శలు వస్తుంటాయని ఆయన అన్నారు. తాజాగా విలేకరులతో మాట్లాడిన ఆయన, ఎవరో ఏదో అన్నారని ఆలోచిస్తూ కూర్చుంటే ముందుకు కదలలేమని అన్నారు. మన ప్రతిభను నమ్ముకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.


ఇప్పుడు కాకపోతే పదేళ్ల తర్వాత అయినా మనపై వచ్చిన విమర్శలకు సమాధానాలు దొరుకుతాయని, అసలు వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. దేనికైనా సమయం రావాలని, అప్పుడే మన విలువ తెలుస్తుందని అన్నారు. విమర్శించే వారి గురించి ఆలోచిస్తే పని చేయలేమని అన్నారు. ప్రేక్షకులను కొత్త కథలతో ఎలా అలరించాలో ఆలోచించాలని అన్నారు. మనకంటూ గుర్తింపు వచ్చిన తర్వాత, ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇక్కడి దాకా వచ్చానని చెప్పడం కంటే ప్రేక్షకుల వల్లే ఈ స్థాయిలో ఉన్నానని చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వారికి ఒత్తిడి, ఇబ్బందులు ఉంటాయని, లేని వారికి అలాంటివేమీ ఉండవని గుర్తు చేశారు. పరిశ్రమకు రాగానే ఒకేసారి పెద్ద హీరో అయిపోవాలని అనుకోకూడదని అన్నారు. మనతో సినిమా తీస్తే మినిమం గ్యారెంటీ ఉంటుందనుకునేలా మనం నిరూపించుకోవాలని అన్నారు. అవకాశాలు వచ్చే వరకూ పరిశ్రమలో పని చేస్తుండాలని అన్నారు. నటుడు రవితేజ పది సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారని గుర్తు చేశారు. అంత కష్టపడ్డారు కాబట్టే ఈ రోజు ఆ స్థాయికి ఎదిగారని అన్నారు. తాను చేసిన సినిమాల్లో ఏది ఇష్టమంటే చెప్పలేని పరిస్థితి అని తెలిపారు. 'హనుమాన్' వచ్చినప్పుడు బాగా చేశాననిపించిందని 'మిరాయ్' వచ్చాక అంతకంటే బాగా చేశానని అనిపించిందని తెలిపారు.

# ఈ వారం విడుదలైన సినిమాల రేటింగ్స్

**ముందు వరుసలో నిలిచిన 'ఛాంపియన్'**

**ఆడియన్స్ ను మెప్పించిన 'శంబాల' - 'ఈషా'**

**విలేజ్ నేపథ్యంతో ఆకట్టుకున్న 'దండోరా'**



ఈ ఏడాదిలో పెద్ద సినిమాల జోరు తక్కువేనని చెప్పాలి. థియేటర్ల దగ్గర చిన్న సినిమాల సందడి ఎక్కువగా కనిపిస్తూ వచ్చింది. ఏడాది చివరికి చేరుకుంటూ ఉండగా, ఈ వారంలో కూడా థియేటర్ల దగ్గర చిన్న సినిమాల హడావిడినే కనిపించింది. ఆ సినిమాల జాబితాలో ఛాంపియన్ .. శంబాల .. దండోరా .. ఈషా వంటి సినిమాలు ఉన్నాయి. ఈ మూడింటిలో కాస్త ఎక్కువ బడ్జెట్ లో రూపొందిన సినిమాగా 'ఛాంపియన్' కనిపిస్తుంది. రోషన్ - అనశ్వర రాజన్ జంటగా నటించిన సినిమా ఇది. స్వప్న సినిమా బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి, ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించాడు. రోషన్ - అనశ్వర జోడీగా కొత్తగా అనిపించడం .. రెండు పాటలు జనంలోకి వెళ్లడం వలన ఈ సినిమాపై బజ్ ఏర్పడింది. రజాకార్ల కాలంలో నడిచే ఈ కథకి, చాలా సైట్లు 2.5 నుంచి 3 వరకూ రేటింగ్ ఇచ్చాయి. ఆ తరువాత స్థానంలో నిలిచిన సినిమాగా 'శంబాల' కనిపిస్తుంది. ఆది సాయికుమార్ .. అర్చన అయ్యర్ .. శ్వాసిక విజయ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి చాలా సైట్లు 2.5 రేటింగును ఇచ్చాయి. ఇక పెద్దగా పబ్లిసిటీ లేకపోయినా 'ఈషా' కూడా థియేటర్ల దగ్గర సందడి చేసింది. హారర్ థ్రిల్లర్ కంటెంట్ పట్ల ఆసక్తిని చూపించిన ప్రేక్షకుల సంఖ్య ఎక్కువగానే కనిపించింది. హెబ్బా పటేల్ - అఖిల్ రాజ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా కూడా ఎక్కువ సైట్ల నుంచి 2.5 రేటింగ్ నే తెచ్చుకుంది. శివాజీ - నవదీప్ నటించిన 'దండోరా' కూడా ఎక్కువగా 2.5 .. 2.75 రేటింగ్ నే నమోదు చేసింది. విలేజ్ నేపథ్యంతో కూడిన ఈ సినిమా, ఎమోషన్స్ వైపు నుంచి ఎక్కువగా కనెక్ట్ అయింది.